/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
గురువారం
24-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 230
పేజీలు : 9

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, గురువారం, తిథి : అష్టమి తె.03.31 వరకు, నక్షత్రం: విశాఖ, ఉ:09.04 వరకు, వర్జ్యం: మ.01.05-02.42 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.13-11.03 వరకు, రాహుకాలం: మ.01.52-03.25 వరకు



## నా జన్మ ధన్యమైంది..

ఈ క్షణం కోసం ఎన్నో ఏళ్లు ఎదురు చూశా
సూర్యుడిపైనా ప్రయోగాలు : ప్రధాని మోదీ

09

## స్వప్నం సాకారమైంది



యావత్ దేశానికి ఎంతో గర్వకారణం
వచ్చే నెలలో ఆదిత్య ఎల్-1 లాంచ్ చేస్తున్నాం..
ఇస్రో చీఫ్ సోమనాథ్

09

## నాలుగేళ్లు ఎదురుచూశా..



చాలా ఆనందంగా ఉంది
ఇస్రో మాజీ చీఫ్ శివన్
చాలా స్వీట్ న్యూస్.. దేశమంతా ఎదురుచూస్తున్న ఈ ప్రయోగం ఇప్పుడు విజయవంతమైంది.

09



## జాబిల్లిపై మూడు సింహాల అడుగులు..

రోవర్‌కు సారనాథ్ అశోక చిహ్నం..

09

### నాటి సోమయాన్.. వాజ్‌పేయి సూచనతో 'చంద్రయాన్'గా మారి..!

# మామా వచ్చేశాం..

జాబిల్లిపై ఇప్పటి వరకు ఏ దేశం దిగని దక్షిణ ధ్రువంపై విక్రమ్ లాండర్ కాలుమోపింది. చంద్రయాన్-3 చందమామను ముద్దాడింది. అంతరిక్షంలో భారత ప్రతిష్టను చాటి చెప్పింది. ఇక నేటినుంచి 14 రోజుల పాటు జాబిల్లిపై రోవర్ పరిశోధనలు జరపనుంది..



జయహో ఇస్రో
చరిత్ర సృష్టించిన చంద్రయాన్-3
చందమామకు చేరువైన భారత్

జాబిల్లిపై అడుగుపెట్టిన చంద్రయాన్-3

విక్రమ్ పరాక్రమ్..

వివరాలు.. 9లో

- విజయవంతంగా దక్షిణ ధ్రువంపై కాలు
- ప్రజ్ఞాన్‌ను విజయవంతంగా దింపిన విక్రమ్
- ఎలాంటి అడ్డంకులు లేకుండా సాఫ్ట్‌ల్యాండింగ్
- చంద్రయాన్3 మిషన్ గ్రాండ్ సక్సెస్
- ఇస్రో శాస్త్రవేత్తల ఆనందోత్సాహాలు
- ప్రధాని మోడీ సహా పలువురు అభినందనలు

### 'నా గమ్యాన్ని చేరుకున్నా. మీరు కూడా!'.. చంద్రయాన్-3

చంద్రయాన్-3 సక్సెస్‌పై ఇస్రో తొలి ట్వీట్ ఇదే..!

అంతరిక్ష చరిత్రలో ఇస్రో సువర్ణ ఘట్టాన్ని లిఖించింది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండర్ విక్రమ్ అడుగుపెట్టడంతో చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతమైంది. ఈ అపూర్వ ఘట్టం సాకారం కావడంపై ఇస్రో తొలి ట్వీట్ చేసింది. 'నా గమ్యాన్ని చేరుకున్నా. మీరు కూడా!' అని చంద్రయాన్-3 అన్నట్టుగా ట్విటర్‌లో పేర్కొంది. చంద్రయాన్ 3 విజయవంతంగా చంద్రుడిపై సాఫ్ట్‌ల్యాండ్ అయింది. కంగ్రాట్స్ ఇండియా! అని ఇస్రో తన ట్వీట్‌లో రాసింది. మరోవైపు, 'భారత్‌ని చంద్రుడిపైకి' చేర్చిన ఇస్రోను ప్రధాని నరేంద్ర మోదీతో పాటు రాజకీయ పార్టీల నేతలు, యావత్ దేశ ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఇంతవరకు ఏ దేశానికి సాధ్యం కాని విధంగా జాబిల్లి దక్షిణ ధ్రువంపై తొలిసారి అడుగుపెట్టి భారత్ సత్తాను ప్రపంచానికి చాటిచెప్పడంలో ఇస్రో కృషికి జేజేలు పలుకుతున్నారు.

**శ్రీహరికోట/బెంగళూరు, ఆగస్టు 23 (మనం న్యూస్):**

పున్నమి నిండు చందమామ సొగసు చూస్తూ వేల ఏళ్లుగా మురిసిపోయిన భారతావని మనసు.. ఇప్పుడు గర్వంతో ఉప్పొంగిపోతోంది. నెలరాజు గుట్టు విప్పేందుకు నింగిలోకి దూసుకెళ్లిన మన చంద్రయాన్-3 విజయగీతిక వినిపించింది. 140కోట్ల మంది భారతీయుల కలల్ని నిజం చేస్తూ జాబిల్లిపై అడుగుపెట్టింది. పదిహేనేళ్ల క్రితం చంద్రుడిపై నీరుందని తేల్చి విశ్వపరిశోధనల్లో కొత్త శ్వాస నింపిన భారత్.. ఇప్పుడు చంద్రయాన్-3తో జాబిల్లిపై ఎవరూ వెళ్లని దారుల్లో వెళ్లి.. ఎవరూ చూడని 'దక్షిణ' జాడల్ని ప్రపంచానికి చూపించింది. బుధవారం సాయంత్రం 5.44 గంటల ప్రాంతంలో ల్యాండర్ మాడ్యూల్.. ల్యాండింగ్‌ను నిర్దేశించిన ప్రాంతానికి చేరుకుంది. సాయంత్రం 6.03 గంటలకు ల్యాండర్ జాబిల్లిపై దిగ్విజయంగా కాలుమోపి.. భారత వైజ్ఞానిక సత్తాను ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ క్రమంలోనే ఇస్రో.. ల్యాండింగ్ మాడ్యూల్‌కు ఆటోమేటిక్ ల్యాండింగ్ సీక్వెన్స్ కమాండ్‌ను పంపించింది. ఈ కమాండ్‌ను అందుకున్న ల్యాండర్ మాడ్యూల్..

..మిగతా 9లో

### తొలి దేశంగా సరికొత్త చరిత్ర..

జాబిల్లి దక్షిణ ధ్రువం..! అంతరిక్ష రంగంలో ప్రబల శక్తులుగా పేరున్న అమెరికా, రష్యా, చైనాలకు సైతం అందని ద్రాక్ష అది. అలాంటి కఠినమైన చోట వ్యోమనౌకను సురక్షితంగా దించి భారత్ సరికొత్త చరిత్రను సువర్ణాక్షరాలతో లిఖించింది. జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా అవతరించింది.





## ఇస్రోకు సెల్యూట్..

చంద్రయాన్-3 విజయంపై **ఆనందాతిరేకాలు**

ఇస్రోకు ప్రముఖుల అభినందనలు



**న్యూఢిల్లీ/అమరావతి/హైదరాబాద్, ఆగస్టు 23 (మనం న్యూస్):**

చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టి ఇస్రో చరిత్ర సృష్టించింది. నిర్దేశించిన సమయంలో విక్రమ్ ల్యాండర్ చంద్రుడిపై సురక్షితంగా సాఫ్ట్ ల్యాండ్ అయింది. ఇప్పటి వరకు ఏ దేశం కూడా వెళ్లని జాబిలి దక్షిణ ధ్రువానికి చేరుకుంది ఇస్రో. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సాధించిన ఈ అద్భుతమైన ఘనతను పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు

..మిగతా 2లో



# గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యం

## పీఎస్పీల ఏర్పాటుకు ఏపీజెన్‌కో, ఎన్‌హెచ్‌పీసీ మధ్య ఒప్పందం

- గ్రీన్ ఎనర్జీలో దేశానికే ఆదర్శంగా నిలుస్తాం: సీఎం జగన్
- మూడు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన
- నంద్యాల జిల్లాలో ఏర్పాటు కానున్న సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులు
- 8 వేల ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు
- సోలార్ పవర్ ప్లాంట్‌తో అనేక మందికి ఉద్యోగ అవకాశాలు
- పర్యావరణ హితంగా ఈ ప్రాజెక్టు ఉంటుంది
- రైతులకు ఉచిత కరెంట్ విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉండొద్దు
- సోలార్ ఎనర్జీ కోసం రూ.2.49 పైసలతో ఒప్పందం కుదుర్చుకున్నాం
- సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి

**అమరావతి, ఆగస్టు 23 (మనం న్యూస్):**

పంప్ స్టోరేజ్ ప్రాజెక్టుల వల్ల భవిష్యత్తు తరాలకు గ్రీన్ ఎనర్జీ అందుతుందని సీఎం జగన్ చెప్పారు. కాలుష్య కారక విద్యుత్‌పై ఆధారపడే పరిస్థితి క్రమేణా తగ్గుతుందన్నారు.. భవిష్యత్తులో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. వీటికి అనుబంధంగా సోలార్, విండ్ ప్రాజెక్టులు అనుసంధానం అవుతున్న తీరు గ్రీన్ ఎనర్జీలో విప్లవానికి దారితీస్తాయని చెప్పారు. ఉదయం 6 నుంచి సాయంత్రం వరకూ సోలార్ వస్తుంది. సాయంత్రం నుంచి తెల్లవారుజామువరకు విండ్ ఎనర్జీని వాడుకోవచ్చన్నారు. పీక్ అవర్స్‌లో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులను వినియోగించుకుంటామని సీఎంతెలిపారు. మూడు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. నంద్యాల జిల్లాలో ఏర్పాటు కానున్న సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు బుధవారం వర్చువల్‌గా శంకుస్థాపన

..మిగతా 2లో

# శ్రీవారి సన్నిధిలో మతమార్పిళ్లు

- ఎర్రచందనం అక్రమ రవాణా
- అడవులను ధ్వంసం చేస్తున్నారు
- అయినా టీటీడీ పట్టించుకోవడం లేదు
- బీజేపీ సమావేశంలో పురందేశ్వరి సంచలన వ్యాఖ్యలు




**విశాఖపట్నం, ఆగస్టు 23 (మనం న్యూస్):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో మత మార్పిడి జరుగుతోందని ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశం బుధవారం విశాఖలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో మత మార్పిడి జరుగుతోందని, అక్కడ అడువులు నాశనం అవుతుంటే టీటీడీ పట్టించుకోవడం లేదన్నారు. ఎర్రచందనం దారి మళ్ళిస్తున్నారని, అడవులను నాశనం చేయడం వల్లనే అక్కడున్న

..మిగతా 2లో

### మంచిమాట

చదువు పాఠం నేర్పి పరీక్ష పెడుతుంది. కానీ జీవితం ముందు పరీక్ష పెట్టి ఆ తరువాత పాఠం నేర్పుతుంది.

శుభోదయం




వివరాలు.. 2లో

## ఉమ్మడిగా పని చేద్దాం



# గన్నవరం ఇన్‌ఛార్జ్‌గా యార్లగడ్డ వెంకట్రావ్

- లోకేశ్ సమక్షంలో పెద్ద ఎత్తున చేరికలు
- యార్లగడ్డను గెలిపించాలని లోకేశ్ పిలుపు
- వంశీ ఓటమికి కలసికట్టుగా పని చేస్తాం: యార్లగడ్డ వెంకట్రావు

**అమరావతి, ఆగస్టు 23 (మనం న్యూస్):** కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్‌గా యార్లగడ్డ వెంకట్రావ్ నియమితులయ్యారు. టీడీపీ అధినేత చంద్రబాబు

..మిగతా 2లో

# ఇస్రోకు సెల్యూట్..

(మొదటిపేజీ తరువాయి)

అందరూ కొనియాడారు. 'మానవ సమాజానికి మరో అతిపెద్ద ముందడుగు! చంద్రయాన్3 విజయవంతంగా చంద్రుడిపై ల్యాండ్ కావడం మానవుని ప్రతిభకు నిదర్శనం.

**ఇస్రో శాస్త్రవేత్తలకు రాష్ట్రపతి ప్రశంసలు..**

ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము ఇస్రో, మిషన్లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలిపారు. ఇది మరపురాని క్షణమని, శాస్త్రవేత్తలు చరిత్ర సృష్టించడం ద్వారా భారతదేశం గర్వించేలా చేశారని అన్నారు. జీవితంలో ఒక్కసారైనా జరిగే సంఘటన ఇది. నేను ఇస్రోను, చంద్రయాన్-3 మిషన్లో పాల్గొన్న వారందరినీ అభినందిస్తున్నాను. మున్ముందు మరిన్ని విజయాలు సాధించాలని వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

**చంద్రయాన్-3 అభినందిస్తూ ప్రశంసలు..: మోడీ**

భారత్ చంద్రయాన్-3 అన్ని సంక్లిష్టతలను అధిగమించి విజయవంతంగా చంద్రుని ఉపరితలం చేరుకుంది. చంద్రయాన్-3 తన 40 రోజుల ప్రయాణాన్ని ముగించుకుని చంద్రునిపైకి చేరుకోగానే, దేశం మొత్తం గర్వించదగిన ఈ క్షణానికి సంతోషించింది. ఇస్రోను అభినందిస్తూ, ఈ చారిత్రాత్మక క్షణానికి ప్రధాని నరేంద్ర మోడీ యావత్ దేశానికి శుభాకాంక్షలు తెలిపారు. చంద్రయాన్-3 'ఆటోమేటిక్ ల్యాండింగ్ సీక్వెన్స్' ప్రారంభమైన వెంటనే, ప్రపంచం మొత్తం కళ్ళు ఈ చారిత్రక క్షణంపై పడ్డాయి.

**దేశ ప్రజలకు అభినందలు : అమిత్ షా, జేపీ నడ్డా**

చంద్రుని దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 విజయవంతంగా దిగిన తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా దేశ ప్రజలకు అభినందలు తెలిపారు.

**ఇస్రో బృందానికి సీఎం జగన్ అభినందనలు**

చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండింగ్ విజయవంతం కావడం పట్ల ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అభినందనలు తెలిపారు. చంద్రుడిపైకి విక్రమ్ ల్యాండర్ చేరుకోవడం పట్ల సీఎం సంతోషం వ్యక్తం చేస్తూ..ఇది దేశం గర్వించదగిన మరియు ప్రతిష్టాత్మకమైన క్షణం అని అభివర్ణించారు.

**ఇస్రో శాస్త్రవేత్తలకు సీఎం కేసీఆర్ అభినందనలు..**

చంద్రయాన్-3 ప్రయోగం సంపూర్ణ విజయాన్ని సాధించడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. చంద్రుని దక్షిణ ధ్రువం మీదకు ల్యాండర్ మాడ్యూల్ను చేర్చిన మొట్టమొదటి దేశంగా ప్రపంచ అంతరిక్ష పరిశోధన రంగంలో భారతదేశం సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇది ప్రతీ భారతీయుడు గర్వించదగ్గ సందర్భం. ఇస్రో శాస్త్రవేత్తలకు, ప్రయోగం విజయవంతం కావడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి అభినందనలు. చిరకాల ఆకాంక్ష నెరవేరిన సందర్భంలో యావత్ భారతదేశ ప్రజలకు ఇది పండుగ రోజు. భవిష్యత్తులో ఇస్రో చేపట్టే అంతరిక్ష పరిశోధనలకు, ప్రయోగాలకు చంద్రయాన్-3 విజయం గొప్ప ప్రేరణను ఇస్తుంది. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ, దేశ కీర్తి ప్రతిష్టలను మరింతగా పెంచే దిశగా అంతరిక్ష పరిశోధన రంగంలో ఇస్రో తన విజయ పరంపరను కొనసాగించాలని సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు.

**ఇది భారతీయుల విజయం..: సీఎం యోగి**

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ లక్నోలో చంద్రునిపై చంద్రయాన్-3 ల్యాండింగ్ కార్యక్రమాన్ని చూశారు. ఇస్రో మూడవ చంద్ర మిషన్ చంద్రుని దక్షిణ ధ్రువంపై విజయవంతమైంది.

**గతం నుంచి చాలా నేర్చుకున్నాం..: సీఎస్ఐఆర్ సీనియర్ శాస్త్రవేత్త**

మరికొద్ది సేపట్లో చంద్రయాన్-3 చంద్రుడిపై అడుగు పెట్టనుందని సీఎస్ఐఆర్ సీనియర్ శాస్త్రవేత్త సత్యనారాయణ తెలిపారు. ఈ చారిత్రాత్మక క్షణంతో.. మేము చంద్రుని ఉపరితలాన్ని తాకడానికి టాప్ 4లోకి మన దేశం కూడా చేరనుంది. వైఫల్యాలు ఎల్లప్పుడూ పాఠాలను అందిస్తాయి. దాని నుంచి మనం చాలా నేర్చుకున్నాము. గత తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకుని, చంద్రుని ఉపరితలంపై చంద్రయాన్-3ని సాఫ్ట్ ల్యాండింగ్ చేసేందుకు ఇస్రో తగిన జాగ్రత్తలు తీసుకుంది.

**నా జీవితంలో ఇంతకంటే సంతోషకరమైన క్షణం లేదు : అనుపమ్ ఖేర్**

నా జీవితంలో ఇంతకంటే సంతోషకరమైన క్షణం లేదు. చిన్నతనంలో చంద మామ దూర్ కే అని పాడేవాళ్ళం.. కానీ ఇప్పుడు అది ఎంతో దూరంలో లేదు. నటుడు అనుపమ్ ఖేర్ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ రోజు నేను దేశానికి, ముఖ్యంగా ఇస్రో శాస్త్రవేత్తలకు నమస్కరిస్తున్నాను. ఎందుకంటే వారు విజయం సాధించారు.

**చంద్రయాన్3 కి శుభాకాంక్షలు!**

దాని అద్భుతమైన విజయానికి అభినందనలు. ఇస్రోకు సెల్యూట్.భారత్ ఇప్పుడు అంతరిక్షంలో సూపర్ లీగ్ లో ఉంది. సాహసయాత్రలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు' అని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ట్వీట్ చేశారు.

**ఇది సాటిలేని విజయం**

ఈ అద్భుతమైన విజయం ఇస్రో అచంచలమైన స్ఫూర్తికి నిదర్శనం. వారి నిబద్ధత, నిరంతర కృషి ప్రతి భారతీయుడి హృదయాన్ని గర్వంతో ఉప్పొంగేలా చేశాయి' అని ఆప్ నేత రాఘవ్ చద్దా ట్వీట్ చేశారు.

1962లో ప్రారంభమైన భారతదేశ అంతరిక్ష కార్యక్రమం నేడు చంద్రయాన్3 రూపంలో కొత్త శిఖరాన్ని నెలకొల్పింది. దేశ ప్రజలందరికీ ఇది సంతోషకరమైన క్షణం. శావేత్తలకు, దేశ ప్రజలందరికీ అభినందనలు, శుభాకాంక్షలు. జై హింద్' అని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ట్వీట్ చేశారు.

చంద్రయాన్3 మిషన్ ప్రయోగం విజయవంతం అయినందుకు ఇస్రోకు అభినందనలు. చంద్రుని ఉపరితలాన్ని జయించిన నాల్గో దేశంగా భారత్ నిలవడం చిరస్మరణీయ విజయం. భారతదేశ అంతరిక్షణ పరిశోధనలకు ఇదో పెద్ద ముందడుగు' అని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ట్వీట్ చేశారు.

'మానవ సమాజానికి మరో అతిపెద్ద ముందడుగు! చంద్రయాన్3 విజయవంతంగా చంద్రుడిపై ల్యాండ్ కావడం మానవుని ప్రతిభకు నిదర్శనం. ఈ అద్భుతమైన విజయం వెనక ఉన్న మేధావులకు అభినందనలు' అని అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ ట్విట్టర్లో పోస్టు చేశారు.

# గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యం





(మొదటిపేజీ తరువాయి)

చేశారు. 8 వేల ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం జగన్ తెలిపారు. పర్యావరణ హితంగా ఈ ప్రాజెక్టు ఉంటుందన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టు వల్ల ఉద్యోగ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. సోలార్ ఎనర్జీ కోసం రూ. 2.49 పైసలతో ఒప్పందం కుదుర్చు కున్నట్లు చెప్పారు. ఏపీ జెన్కో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎన్హెచ్పీసీ సంయుక్తంగా ఈ ప్రాజెక్టులను నిర్మించాలని నిర్ణయించాయన్నారు. నంద్యాల జిల్లాలోని యాగంటిలో 1000 మెగావాట్లు.. అనంతపురం జిల్లా కమలపాడులో 1950 మెగావాట్లతో ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి. దీనికి సంబంధించి స్పెషల్ పర్పస్ వెహికల్ను సైతం ఏర్పాటు చేయనున్నారు. రెండు పిఎస్పీలకు సంబంధించి ఏపీ జెన్కో, ఎన్హెచ్పీసీలు.. ముఖ్యమంత్రి జగన్, మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో సంతాకాలు చేసారు. ఈ ప్రాజెక్టుల కోసం జెన్కో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్ విషయంలో ఇబ్బంది లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. మరికొన్ని ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేసే విషయంలో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తామని చెప్పారు. ఒక కృత్రిమ బ్యాటరీగా పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు పనిచేస్తాయని.. కాలుష్య రహిత విద్యుత్ ఉత్పాదనలో ఏపీ మొదటి స్థానంలో నిలిచేలా ఈ అడుగులు వేస్తున్నామన్నారు. ఏపీలో 8999 మెగావాట్లకు సంబంధించి సోలార్, విండ్ పవర్ ఉందన్నారు. రైతులకు ఉచితంగా పగటిపూటే విద్యుత్తు అందుబాటులోకి రావాలని, 7200 మెగావాట్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో రూ.2.49లకే ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. రైతులకు ఉచితంగా కరెంటును సమర్థవంతంగా కొనసాగించేందుకు, ఎలా ఢోకా లేకుండా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏర్పాటు చేసిందని తెలిపారు. తక్కువ ధరకే కరెంటు వస్తున్నందువల్ల ప్రభుత్వానికి, జెన్కోకు వెసులుబాటు కలుగుతుందన్నారు. వేల మెగావాట్ల ప్రాజెక్టులకు సంబంధించి లొకేషన్లను గుర్తించామని.. 29 ప్రాజెక్టులకు సంబంధించి 33వేల మెగావాట్లకు పైగా ప్రాజెక్టు నివేదికలు సిద్ధం అయ్యాయని తెలిపారు. కొన్ని డీపీఆర్లు కూడా సిద్ధం అయ్యాయి...వివిధ కంపెనీలకు అలాట్మెంట్కూడా చేశామని.. ఇందులో భాగంగానే ఇవాళ ఎన్హెచ్పీసీతో ఒప్పందం చేసుకుంటున్నామని తెలిపారు.

యాగంటిలో, కమలపాడులో దాదాపుగా 2వేల మెగావాట్లకు సంబంధించి రూ.10వేల కోట్లతో చెరిసగం వాటాతో ప్రాజెక్టుల నిర్మాణానికి ఎంఓయూ కుదుర్చుకుంటు న్నామని తెలిపారు. ఈ రెండు సంస్థలూ మరింతగా అడుగులు ముందుకేసేందుకు మరో 3700 మెగావాట్లకు సంబంధించిన ఫీజబిలిటీ స్టడీలు జరగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ సంస్థల విద్యుత్ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, ప్రయివేటు కంపెనీలను కూడా ప్రోత్సహిస్తు న్నామని.. గ్రీన్ ఎనర్జీ విషయంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తామని జనగ్ తెలిపారు. 2300 మెగావాట్ల సౌరవిద్యుత్ గ్రీన్ కో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్నామని.. 2300 మందికి ఉద్యోగావకాశాలు వస్తాన్నారు. ఆర్సెలర్ మిట్టల్ కూడా 1014 మెగావాట్ల సోలార్, విండ్ పవర్ పనులకు శంకుస్థాన చేస్తున్నాం. దాదాపు వేయి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ఎకోరన్ సంస్థ 2వేల మెగావాట్ల పునర్ ఉత్పాదక ప్రాజెక్టులకు కూడా శంకుస్థాపన చేస్తున్నాం. మరో 2 వేలమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రాబోయే రోజుల్లో స్థానికంగా మన పిల్లలకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని.. ప్రతి మెగావాట్ ఉత్పత్తికి ఆ ప్రాజెక్టుల లైఫ్ ఉన్నంతకాలం రాయల్టీ కింద రూ.1లక్ష చొప్పున వస్తుందని తెలిపారు. జీఎస్టీ ఆదాయం కూడా ప్రభుత్వానికి వస్తుందన్నారు., సహకారం అందిస్తున్న రైతులకు, రాష్ట్ర ప్రభుత్వం మధ్యవర్తిగా ఉంటూ ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.30వేలు లీజు చొప్పున వస్తుందని జగన్ తెలిపారు. ప్రతి రెండేళ్లకు 5శాతం లీజు రుసుము పెరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టుల వల్ల రైతులకూ మంచి జరుగుతుందని.. దశాబ్దాలుగా నీళ్లకు కటకటలాడే ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టుల కారణంగా రైతులకు మంచి జరుగుతుందని తెలిపారు.

# గన్నవరం ఇన్‌ఛార్జ్‌గా యార్లగడ్డ వెంకట్రావ్



(మొదటిపేజీ తరువాయి)

ఆదేశాలు మేరకు వెంకట్రావ్‌ను గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్‌గా నియమిస్తున్నట్లు ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రకటించారు. ఈ మేరకు బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు.మరోవైపు గన్నవరం నియోజకవర్గంలో ఈరోజు యార్లగడ్డ ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ సమక్షంలో పెద్దఎత్తున వైసీపీ నేతలు, శ్రేణులు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్‌గా యార్లగడ్డ వెంకట్రావును నియమిస్తున్నట్లు లోకేశ్ ప్రకటించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో యార్లగడ్డ వెంకట్రావును గెలిపించి పసుపు జెండా ఎగరేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. యార్లగడ్డతో పాటు తెలుగుదేశంలో చేరేందుకు వచ్చిన వారందరికీ పసుపు కండువాలు కప్పి యువనేత సాదరంగా ఆహ్వానించారు. అయితే గన్నవరంలో లోకేశ్ ప్రసంగిస్తుండగా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో జై లోకేష్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ టీడీపీ శ్రేణులు సెల్ ఫోన్ టార్చ్‌లు వేశారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా కూడా సరిగా చేయలేని ప్రిజనరీకి, ముందు చూపుతో విద్యుత్ సమస్యలు పరిష్కరించి విజనరీకి ఇదే తేడా అంటూ లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. పిల్లసైకో వంశీని రాజకీయాల నుంచి శాశ్వతంగా బాహిష్కరించేందుకు అంతా కలసికట్టుగా పనిచేయాలన్నారు. గన్నవరంలో ప్రతీ తెలుగుదేశం కార్యకర్తను కాపాడుకునే బాధ్యత లోకేశ్ తీసుకుంటారన్నారు. తన గెలుపు కోసం కష్టపడిన తెలుగుదేశం శ్రేణులపైనే తప్పుడు కేసులు పెట్టించి మరీ వేధిస్తున్న పిల్ల సైకో వంశీ అం టూ మండిపడ్డారు. పార్టీ మారే ముందు కూడా పట్టిసీమ లేకుంటే గన్నవరంలో బాత్రూమ్ కడిగేందుకు కూడా నీళ్లు ఉండేవి కాదంటూ వంశీ ఎంతో నటించారన్నారు. కనీసం పేరు కూడా సరిగా తెలియని గన్నవరం పిల్లసైకోకి ఓసారి ఎంపీగా, రెండు సార్లు ఎమ్మెల్యేగా తెలుగుదేశం బీఫామ్ ఇచ్చిందన్నారు. మంగళగిరిలో ఓటమే తనలో కసి పెంచిందన్నారు. తరచూ ఓడిపోతున్న మంగళగిరి ఇప్పుడు తెలుగుదేశం కంచుకోటగా మారిందన్నారు. ఇక్కడున్న పిల్ల సైకోని, పక్క నియోజవర్గనీ గుడివాడలో సన్న బియ్యం సన్నాసిని ఓడించాలంటూ వ్యాఖ్యలు చేశారు. గన్నవరం ఇన్చార్జ్‌గా చనిపోయే వరకూ బచ్చుల అర్జునుడు అంకితభావంతో కృషి చేశారన్నారు. శాసనమండలిలో తనతో పాటు బచ్చుల అర్జునుడు, మంతెన సత్యనారాయణ రాజు మూడు రాజధానుల బిల్లు అడ్డుకోవడంలో ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. బచ్చుల అర్జునుడు కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉండి వారిని రాజకీయంగా పైకి తీసుకొస్తుందని లోకేశ్ భరోసా ఇచ్చారు. నారా లోకేష్ సమక్షంలో పెద్ద ఎత్తున వైసీపీ నేతలు శ్రేణులు తెలుగుదేశంలో చేరారు. టీడీపీలో చేరిన వారిలో సిట్టింగ్ ఎంపీటీసీ లు, మాజీ ఎంపీపీలు, సర్పంచ్‌లు సహకార బ్యాంకు సభ్యులు ఇతర నియోజకవర్గం నేతలు ఉన్నారు. యార్లగడ్డ వెంట తెలుగుదేశంలో చేరేందుకు వైసీపీ నుంచి భారీ స్థాయిలో కీలక నేతలు, కార్యకర్తలు వచ్చారు. వంశీ వైసీపీకు వెళ్ళినప్పుడు ఆయన వెంట వెళ్లకుండా టీడీపీలో పసుపు శ్రేణులు ఉండిపోయారు.

**వంశీ ఓటమికి కలసికట్టుగా పనిచేస్తాం: యార్లగడ్డ**

అనంతరం యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ వంశీ ఓటమి కోసం అంతా కలిసికట్టుగా పనిచేస్తామని, కంచుకోటలో తెలుగుదేశం జెండా ఎగురవేస్తామని స్పష్టం చేశారు. ఆత్మాభిమానంతోనే తెలుగుదేశంలోకి వస్తున్నాం తప్ప మరేదీ ఆశించి కాదన్నారు. వైసీపీలో గ్రామ స్థాయి నుంచీ రాష్ట్ర స్థాయి వరకూ ఏ ఒక్కరికీ గౌరవం లేదన్నారు. తాము రౌడీయిజం చేయటానికి రాలేదని, రాజకీయం కోసమే వచ్చామన్నారు. కొత్త, పాత కలయికల్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. ఏ ఒకరికి సమస్య ఉన్నా నేరుగా తనకే చెప్పాలని సూచించారు. ఐక్యంగా గన్నవరంలో గెలిచి ముందు తెలుగుదేశం జెండా ఎగురవేద్దామని యార్లగడ్డ వెంకట్రావు పిలుపిచ్చారు.

# ఉమ్మడిగా పని చేద్దాం

- దటీజ్ మోడీ.. త్రివర్ణ పతాకానికి ఆయన ఇచ్చే గౌరవం అలాంటిది..




జొహన్నెస్‌బర్గ్, ఆగస్టు 23 : 15వ బ్రిక్స్ సమ్మిట్లో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోడీ దక్షిణాఫ్రికా రాజధాని జొహన్నెస్‌బర్గ్ ఉన్నారు. ఈ క్రమంలో బ్రిక్స్ దేశాల అధినేతలను గ్రూప్ ఫోటోకు పోజులివ్వడానికి పిలిచారు. ఆ సమయంలో ప్రధాని మోదీ వ్యవహరించిన తీరుపై ప్రశంసలు కురుస్తున్నాయి. దక్షిణాఫ్రికాలో జరుగుతున్న బ్రిక్స్ సమ్మిట్‌లో గ్రూప్ ఫోటో సెషన్లో ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం త్రివర్ణపతాకాన్ని గౌరవించే అద్భుతమైన చర్యను ప్రదర్శించారు. ఈ సమయంలో ప్రధానమంత్రి మోడీ నేలపై చిన్న త్రివర్ణ పతాకాన్ని గమనించారు. తాము నిలబడే దగ్గర ఆ కాగితం ఉండటంతో ప్రధాని వెంటనే స్పందించారు. త్రివర్ణ పతాకాన్ని గమనించిన ప్రధాని దానిపై అడుగు పెట్టకుండా చూసుకున్నారు. జాతీయ పతాకాన్ని అందుకుని జేబులో పెట్టుకున్నాడు. ప్రధాని మోదీ సంజ్ఞకు సంఘీభావం తెలుపుతూ, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా కూడా దానిని అనుసరించి మైదానంలో ఉంచిన దక్షిణాఫ్రికా జెండాను తీసి తన జేబులో ఉంచుకున్నారు. అక్కడున్న కాగితాన్ని తీసి.. తన సహాయకులకు అందించారు. ప్లీనరీ సమావేశానికి ముందు ఈ సంఘటన జరిగింది. బ్రెజిల్ ప్రెసిడెంట్ లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా, చైనా అధ్యక్షుడు జీ జిన్పింగ్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, పీఎం నరేంద్ర మోడీ, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ గ్రూప్ ఫోటోలో ఉన్నారు. ప్రస్తుతం ప్రధాని మోదీ దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో జరుగుతున్న 15వ బ్రిక్స్ సదస్సులో పాల్గొంటున్నారు. అంతకుముందు ప్రధాని మోదీ తన దక్షిణాఫ్రికా కౌంటర్ సిరిల్ రామఫోసాతో ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక సంబంధాలలో సాధించిన పురోగతిని సమీక్షించారు. ప్రాంతీయ, బహుపాక్షిక అంశాలపై అభిప్రాయాలను మార్పిడి చేసుకున్నారు. ఉమ్మడిగా పని చేసే మార్గాలపై కూడా చర్చించారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం, బ్రిక్స్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించడంపై ప్రధాని మోదీ రామఫోసాను అభినందించారు. పరస్పర అనుకూలమైన తేదీలో దక్షిణాఫ్రికాకు దేశ పర్యటనకు రావాలని అధ్యక్షుడి ఆహ్వానాన్ని అంగీకరించారు. దక్షిణాఫ్రికా, గ్రీస్‌లోమూడు రోజుల పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ, ఆగస్టు 22-24 వరకు దక్షిణాఫ్రికా అధ్యక్షతన జరిగే 15వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యేందుకు అధ్యక్షుడు రామాఫోసా ఆహ్వానం మేరకు మంగళవారం ఇక్కడికి చేరుకున్నారు.

# భారత ఏస్ ఆర్చర్ జ్యోతి సురేఖకు సీఎం జగన్ అభినందనలు

తాడేపల్లి, ఆగస్టు 23 (మనం న్యూస్): భారత ఏస్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అభినందించారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సీఎంను జ్యోతి సురేఖ బుధవారం కలిశారు. ఇటీవల బెర్లిన్లో జరిగిన వరల్ ఆర్చరీ చాంపియన్షిప్, ప్యారిస్లో జరిగిన ఆర్చరీ వరల్ కప్లో పలు పతకాలను ఆమె సాధించారు. తాను సాధించిన పతకాలను సీఎంకు సురేఖ



చూపించారు. అంతర్జాతీయ వేదికలపై ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను వెలుగెత్తి చాటడంపై సురేఖను సీఎం ప్రశంసించారు. తనకు డిప్యూటీ కలెక్టర్గా పోస్టింగ్ ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడాకారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్న సీఎం.. రాబోయే రోజుల్లో ఇదే స్థాయిలో ఏపీకి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు.

# శ్రీవారి సన్నిధిలో మతమార్పిళ్లు

(మొదటిపేజీ తరువాయి)

జంతువులు జనావాసాలకు వస్తున్నాయని, ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆందోళనకరంగా ప్రభుత్వం పనితీరుందని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాలలో ఏడు లక్షల నలభై నాలుగు వేల కోట్ల రూపాయలు అప్పు చేసిందన్నారు. అప్పుల భారంతో రాష్ట్ర ప్రభుత్వం కృంగిపోతుందని.. ప్రభుత్వ ఆస్తులను సైతం తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కల్తీ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని దుయ్యబట్టారు. సీఎం జగన్ ఇంటి దగ్గరలో మహిళలపై దాడులు జరుగుతున్నాయని, మహిళలకు రాష్ట్రంలో రక్షణ లేదని పురందేశ్వరి అన్నారు. గ్రామపంచాయ తీల నిధులను దారి తప్పించారని.. చిన్న చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించవలసిన బకాయిలు ఇవ్వలేదని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిర్వీర్యం చేయాలని కేంద్రం ఎప్పుడు ఆలోచన చేయలేదని, ఉద్యోగులకు ఎలాంటి భరోసా ఇవ్వాలి.. వారి భవిష్యత్‌పై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ఉందన్నారు. పార్టీకి పదాధికారులు అంకితభావంతో పని చేయాలని, ఒకరికిద్దరికి బాధ కలిగి ఉండవచ్చునని, ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని పురందేశ్వరి అన్నారు. అగ్ర నాయకులు ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపు ఇస్తారని, ప్రతి కార్యకర్తను కలుపుకుంటూ పోవాలని ఆమె హితవు పలికారు. పదవులు వచ్చిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. బీజేపీపై ప్రతి కార్యకర్తకు ఆత్మవిశ్వాసం పెరిగే విధంగా పదాధికారులు పనిచేయాలని, క్రమశిక్షణతో పనిచేయాలని, రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయాలని పురందేశ్వరి పిలుపిచ్చారు.

## అక్కడ మోడీ.. ఇక్కడ జగన్

- ఇద్దరూ శనిలా పట్టారు: రామకృష్ణ

ఏలూరు, ఆగస్టు 23 (మనం న్యూస్): అమరావతికి సీఎం జగన్మోహన్ రెడ్డి, పోలవరంకు ప్రధాని నరేంద్ర మోడీ ఒక శనిలా పట్టారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రానికి త్రాగునీరు, సాగునీరు, 900 మెగావాట్లు విద్యుత్తును అందించే ప్రాజెక్టు పోలవరం ప్రాజెక్టు అని అన్నారు. డ్యాం పోయింది, ప్రాజెక్ట్ గోడ కొట్టుకు పోయిందని రాష్ట్ర ప్రభుత్వం కుంటి సాకులు చెబుతోందని మండిపడ్డారు. పరిపాలన చేతగాని దద్దమ్మ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం వల్ల రాష్ట్రం అన్ని విధాలా నష్టపోతుందన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి డబ్బులు తీసుకురాలేని వ్యక్తి జగన్ అని వ్యాఖ్యలు చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మించాలంటే మొదట నిర్వాసితులకు డబ్బులు చెల్లించాల్సిందే అని రామకృష్ణ డిమాండ్ చేశారు.

## తిరుమలలో కొనసాగుతున్న ఆపరేషన్..

- త్రుటిలో తప్పించుకున్న చిరుత



తిరుమల, ఆగస్టు 23 (మనం న్యూస్): తిరుమలలో ఆపరేషన్ చిరుత కొనసాగుతోంది. మంగళవారం రాత్రి చిరుత, ఎలుగుబంటిని బంధించేందుకు అటవీశాఖ అధికారులు ప్రయత్నించారు. సుమారు 100 మంది సిబ్బందితో అటవీ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగించారు. అయితే ట్రాప్ నుంచి చిరుత, ఎలుగుబంటి త్రుటిలో తప్పించుకున్నాయి. చిరుత బోన్‌కు సమీపంలోనికి వచ్చి వెనక్కి వెళ్లింది. మరోవైపు ఎలుగుబంటికి మత్తు ఇచ్చి ట్రాప్ చేసేందుకు సిబ్బంది యత్నించగా తప్పించుకుని పారిపోయింది. చిరుత, ఎలుగుబంటిని ట్రాప్ చేస్తే నడక మార్గంలో వన్య మృగాల నుంచి ప్రమాదం తప్పినట్లేనని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.

## నేషనల్ హైవే 72 భూ సేకరణపై రైతులతో చర్చలు

- తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీ



చంద్రగిరి, ఆగస్టు 23, మనం న్యూస్ : మండల పరిధిలోని కాలూరు మరియు మిట్టపాలెం నేషనల్ హైవే 71 జాతీయ రోడ్డు విస్తరణకు సంబంధించి బుధవారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ శిరీష మరియురైతులుతో తిరుపతి జిల్లా ఏ జాయింట్ కలెక్టర్ బాలాజీ భూ సేకరణ కోసం 3జీ విచారణ చేశారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం మార్కెట్ వాల్యూ ప్రకారం భూమికి నష్టపరిహారం రైతులకు 2.5 నగదు ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన అన్నారు. ప్రజల ప్రయోజనాల అవసరాల మేరకు జాతీయ రహదారి విస్తరణ కోసం రైతులు ముందుకు రావాలని వెల్లడించారు. సదరు రైతులు సందేహాలు కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహశీల్దార్ మోహన్ రెడ్డి, ఆర్ ఐ అమృత, సర్వేర్ పురుషోత్తం, వీఆర్వో విష్ణు, క్షేత్రస్థాయి అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కుల, ఆదాయ ధ్రువీకరణ దరఖాస్తులలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు




తొట్టంబేడు, ఆగస్టు 23, మనం న్యూస్: మండలంలోని పూడి పంచాయితీ సచివాలయ పరిధిలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గత 12 రోజులకు ముందు వాలంటీర్లు సుమారు 33 కుల ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కోసం లబ్ధిదారుల వద్ద నుంచి ఒక్ దరఖాస్తుకు 100 రూపాయలు చొప్పున నగదు సచివాలయానికి చేర్చారు. అయితే రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య కారణంగా 12 రోజుల నుంచి ఇంత వరకు సర్టిఫికెట్లు మంజూరు చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నవరత్నాలలో భాగంగా సంక్షేమ పథకాలను ప్రజలకు ప్రవేశ పెడుతుంటే ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూన్నరన్న ఆరోపణలు బలంగా వినబడుతున్నాయి. చేయూత పథకానికి కొద్ది రోజులు మాత్రమే సమయం ఉన్నందున గ్రామస్తులు ఆందోళన వ్యక్తపరిస్తున్నారు.ఈ సమస్య ఈ గ్రామంలోనే ఉన్నదా? లేక మండల స్థాయిలో అన్ని గ్రామాల్లో ఇలానే ఉన్నదా తెలియాల్సి ఉన్నది. ఏది ఏమైనప్పటికీ అధికారుల నిర్లక్ష్యానికి నిరుపేదలు బలేపే పరిస్థితి నెలకొన్నది. ఉన్నత స్థాయి అధికారులు చొరవ తీసుకొని నిర్లక్ష్యంగా పని చేస్తున్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయంలో రికార్డుల గదికి మరమ్మతు పనులు



తొట్టంబేడు, ఆగస్టు 23, మనం న్యూస్: తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న రెవెన్యూ రికార్డుల గది పూర్తిగా శిథిలా వస్థకు చేరుకుని చిన్నపాటి వర్షాలు పడినా కూడా రికార్డు లుతడిచిపోతూ ఉండేవి. దీనికి తోడు రికార్డులు గది కిటికీలు విరిగిపోయి అధ్వానంగా ఉండేది. రికార్డులు గదికి రక్షణ కూడా ఉండేది కాదు. ఎన్నో సార్లు పత్రికల్లో కూడా రికారులు గదికి భద్రత ఎక్కడ? అని వార్తలు కూడా ప్రచురితమైనయి. ఎంతోమంది తాహశీల్దార్లు ఇక్కడ బాధ్యతలు చేపట్టినప్పటికీ ఈ సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవు. శ్రీకాళహస్తి రెవిన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ పని చేస్తూ తొట్టంబేడు కార్యాలయం ఇన్చార్జ్ తాహశీల్దార్గా బాధ్యతలు స్వీకరించిన ఎర్ర రెడ్డి సుధీర్ రెడ్డి రికార్డులు భద్రపరిచే గది పై ప్రత్యేక శ్రద్ధ వహించి మరమ్మత్తు పనులు చేయడానికి శ్రీకారం చుట్టారు. శ్రీకాళహస్తి ఆర్డిఓ ఎస్.కె రామారావు కూడా ఈ రికార్డుల గదిని పరిశీలించడం కూడా జరిగింది. వర్షాకాలం రానుండడంతో రికార్డులు గదికి భద్రత కల్పించడానికి పై అధికారులు సూచనలతో పనులు ప్రారంభించారు. అంతే కాకుండా తాగునీటి బోరు కూడా మర మ్మత్తులకు గురి కావడంతో దానిని కూడా బాగు చేయించి సమస్య పరిష్కారం చూపడం చేశారు. తొట్టంబేడు తాహశీల్దార్ కార్యాల యంలో గాడి తప్పిన పాలనను సరిచేస్తూ ముందుకు సాగుతున్నారు. తాహశీల్దార్ ఎర్ర రెడ్డి సుధీర్ రెడ్డికి మండల ప్రజలు, రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శనీయులు - చిరస్మరణీయులు

- జిల్లా కలెక్టర్

తిరుపతిటౌన్, ఆగష్టు 23, మనం న్యూస్: నిరుపేద కుటుంబంలో పుట్టిన సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు బ్రిటిష్ పాలకుల నిరంకుశ ధోరణికి ఎదురొడ్డి మద్రాసులో సైమన్ కమిషన్కి వ్యతిరేకంగా తన వాక్కు వినిపించి వెరవక ఛాతీ చూపిన ధీరోదాత్తుడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అని, టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి అని ఆదర్శప్రాయుడు అని, ఆయనను స్మరించుకోవడం మన బాధ్యత అని జిల్లా కలెక్టర్ కె. వెంకట రమణా రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో కలిసి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు 1872 ఆగష్టు 23 న జన్మించారని, తన పదకొండోయేట తండ్రి మరణించారని అనంతరం వారి తల్లి తన పిల్లలతో ఒంగోలుకు వెళ్లి అక్కడే పని చేసుకుంటూ పిల్లలను పోషించారని, చిన్న వయసులోనే ప్రకాశం నాటకాలు వేసి, చదువు కొనసాగించి న్యాయవాదిగా ఎదిగి, స్వాతంత్ర్య సమరంలో చురుగ్గా పాల్గొన్నారని అన్నారు. పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకై ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ మరణించటంతో ఉద్యమ ఫలితంగా 1953 అక్టోబర్ 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు నియమితులు అయ్యారని , తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం స్థాపన, సేద్యపు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, విజయవాడ వద్ద కృష్ణా నది పై బ్యారేజి నిర్మాణంలో తన వంతు కృషి చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికార ఇన్చార్జి అధికారి, భాస్కర్ రెడ్డి ఉప కార్మిక కమిషనర్ బాలు నాయక్, జిల్లా సమాచార పౌర



సంబంధాల అధికారి బాలకొండయ్య, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ల తర్వాత నెరవేరిన గ్రామస్తుల కళ...

- వలసపల్లి పంచాయతీలోని నాలుగు గ్రామాల ప్రజలకు తీరనున్న రోడ్డు సమస్య
- రూ.ఐదు కోట్లతో నాలుగు గ్రామాలను కలుపుతూ తారు రోడ్డు మంజూరు
- రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి ,ఎంపీ మిథున్ రెడ్డి, నాగరాజ రెడ్డిలకు గ్రామస్తులు అభినందనలు
- రోడ్డు భూమి పూజలో పాల్గొన్న సర్పంచ్ తనయుడు, గ్రామస్తులు



మదనపల్లి, ఆగష్టు 23, మనం న్యూస్ : ఎప్పుడో బ్రిటిష్ వాళ్ళ పరిపాలనలో వేసిన మట్టి రోడ్డులోనే తరతరాలపాటు ప్రజలు నడిచారు. స్వాతంత్రం వచ్చిన తరువాత ఇన్నేళ్ల ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆ నాయకుడు వస్తే రోడ్డు వేస్తాడు, ఈ నాయకుడు వస్తే రోడ్డు వేస్తాడు అని వలసపల్లి గ్రామ ప్రజలు కళలు కన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన ప్రజాప్రతినిధులకు ఓట్లు వేసి ఎదురు చూసారే గానీ ఏ ఒక్కరు గ్రామ ప్రజల చిరకాలపు కళగా మిగిలి ఉన్న కోటగడ్డ, కాట్లాటపల్లి, వలసపల్లి, మొరాలను అనుసంధానం చేసే రోడ్డును ఏ నాయకుడు పట్టించుకోలేదు.ఇక గ్రామ ప్రజల ఆశలన్ని అవిరి అవుతాయన్న దశలో వారి కళలను సాకారం చేస్తూ రాష్ట్ర అటవీ, విద్యుత్,పర్యావరణం, శాస్త్ర సాంకేతిక,భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ,లోక్ సభ ప్యానల్ స్పీకర్, లోకసభ వైసిపి పక్ష నేత, ఉభయగోదావరి జిల్లాల వైఎస్ఆర్సిపి రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చొరవతో నేడు వసలపల్లి గ్రామ ప్రజలు తరతరాల కళ నెరవేరింది. ఈ కళ సాకారం కోసం ఎన్నో సార్లు ఎంపీను వలసపల్లి సర్పంచ్ సరస్వతమ్మ కుమారుడు జి .నాగరాజ రెడ్డి గ్రామస్తులతో కలసి రోడ్డు సమస్యను విన్నవించుకున్నారు. స్పందించిన ఎంపీ మిథున్ రెడ్డి రూ 5 కోట్ల రూపాయలతో కోటగడ్డ కాట్లటపల్లి, వలసపల్లి ,మొరాల గ్రామాలను అనుసంధానము చేస్తూ తారు రోడ్డు మంజూరు అయింది. ఈ రోడ్డు పనులకు బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో భూమి పూజ చేశారు. ఇన్నేళ్లు మట్టి రోడ్డులో ప్రయాణం చేసిన మాకు తారు రోడ్డు సమస్య తీరిందని వారి కళ్ళలో సంతోషం కలిగింది. వర్షాలు పడినప్పుడు ఈ మట్టి రోడ్డులో ప్రయాణించడం చాలా కష్టమయ్యేదని, త్వరలోనే ఈ కష్టం నుండి విముక్తి కలగడంతో ఆనందాన్ని ఇస్తుందని ప్రజలు సంతో షాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి,వల సపల్లి యువ నాయకుడు జీ .నాగరాజ రెడ్డి లను వలసపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మునిరెడ్డి, వైసిపి నాయకులు,కార్యకర్తలు, వలసపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముంగిలిపట్టులో భారీగా టీడీపీ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్‌లో చేరికలు

- టీడీపీకి గుడ్ బై చెప్పి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన గ్రామస్తులు
- రూ.43 లక్షలతో ఆసుపత్రి, మహిళా భవనం నిర్మాణంకు చర్యలు
- అతి త్వరలో భూమి పూజ చేసి పనులు ప్రారంభం చేయనున్న తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



చంద్రగిరి, ఆగష్టు 23, మనం న్యూస్ : చంద్రగిరి మండలం కొంగర వారిపల్లె పంచాయతి,ముంగిలిపట్టు గ్రామం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అలాంటి కంచుకోటను అభివృద్ధి మంత్రంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,తుడా ఛైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు కంచుకోటకు బీటలు వేస్తూ సుమారు 40 కుటుంబాలలోని, తెలుగు దేశంపార్టి నాయకులు,కార్యకర్తలు,ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈసందర్భంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం రాత్రి నుంచి ముంగిలిపట్టు గ్రామంలో త్రిష్ణవేసి ఎన్ని కుల యుక్తులు పడ్డ వైఎస్సార్ సిపిలో చేరికలను ఆపలేక పోయారన్నారు. గ్రామంలో సుదీర్ఘ కాలంగా ఉన్న ఆసుపత్రి భవన స్థలం సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామస్తులు తాము చెవిరెడ్డి కుటుంబానికే అండగా ఉంటామన్నందుకు గ్రామ ప్రజలకు రుణపడి ఉంటామ న్నారు.ఇన్ని రోజులు తెలుగుదేశం పార్టి నాయకులకు గ్రామ సమస్య కనపడలేదా అని ప్రశ్నించారు. తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చొరవతో శాశ్వత భవన నిర్మాణం కు సత్వర చర్యలు ప్రారంభి ంచామన్నారు.రూ.43 లక్షల ప్రభుత్వ నిధులతో ఆసుపత్రి, మహిళా, భవన నిర్మాణం మూడు నెలల్లో పూర్తి చేస్తామని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిఅ న్నారు. గ్రామంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,తుడా ఛైర్మన్ మోహిత్ రెడ్డి కుటుంబం పట్ల ఆకర్షి తులై పార్టీలో చేరామంటున్న గ్రామస్తులను హర్షిత్ రెడ్డి అభినం దించారు.ప్రభుత్వ ఆసుపత్రి స్థలం సమస్యను తుడా ఛైర్మన్ మోహిత్ రెడ్డి దృష్టికి తెచ్చిన ముంగిలిపుట్టు మహిళలు రాజకీయ పార్టీలకు అతీతంగా తక్షణం స్పందించి భవన నిర్మాణంకై ముందుకు వచ్చిన తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం చూపిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తీరు పట్ల గ్రామంలో సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి,తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలకు కృతజ్ఞతగా ఉంటామని బహిరంగంగా హామీ ఇచ్చిన మహిళలు, గ్రామంలో ఆసుపత్రి, మహిళా భవనం నిర్మాణంకు ముందుకు వచ్చిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి,లకు రుణ పడి ఉంటామన్న గ్రామస్తులు అన్నారు.ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబం పట్ల అపారమైన నమ్మకంతో స్వచ్ఛందంగా తరలి వచ్చి పార్టీలో చేరిన ముంగిలిపట్టు గ్రామస్తులు గత 40ఏళ్లుగా టీడీపీలో ఉన్నా తమ గ్రామంలో రాజకీయాలకు అతీతంగా ఎలాంటి అభివృద్ధి జరగలేదని అసహనం వ్యక్తం చేసిశారు.మహిళలు.కులం,మతం, రాజకీయ పార్టీలకు అతీతంగా పని చేస్తూ అండగా నిలిచిన చెవిరెడ్డి నాయకత్వంను బలపరుస్తామన్నారు.రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయడం తప్ప విమర్శలు చేయడం తమకు తెలియదన్నారు.తన తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తన అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలకు ముంగిలిపుట్టు గ్రామంపై అపారమైన గౌరవం ఉందన్నారు.గ్రామంలో ఎవ్వరికి ఏ సమస్య వచ్చినా తాము అండగా నిలబడతామని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. అనంతరం తెలుగు దేశం పార్టి నుంచి నవ్వులూరి విజయ, మేడసాని రోహిణి,కట్టా రాజబాబు నాయుడు,నెల్లూరి నాగులు నాయుడు, వళ్ళూరి రాణెమ్మ,తోపాటు 40కుటుంబాలు వైఎస్సార్ సిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో యంపిపి హేమేంద్రకుమార్ రెడ్డి,వైఎస్ యపిపి వెంకటరత్నం, మండల పార్టీ పరిశీలకులు కొత్తపాటి మునీశ్వర్ రెడ్డి, మట్టామదు ,చంద్రగిరి మండలం లోని డివిజన్ పార్టి అధ్యక్షులు, అగరాల దేవారెడ్డి,బో చంద్రారెడ్డి,కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాగరాజు,నాయకులు మల్లం చంద్రమౌళి రెడ్డి, మస్తాన్, పి.చంద్రశేఖర్ రెడ్డి,బుల్లెట్ చంద్ర మౌళి రెడ్డి, రాజయ్య,వరలక్ష్మి, ముంగిలిపట్టు సర్పంచ్ లు,జె. భారతి,అగరాల భాస్కర్ రెడ్డి,పానేటి చెంగల్రాయులు, బండారు సుధాకర్ జె.దామోదర్ నాయుడు,ప్రకాష్ రెడ్డి,పరందామ నాయుడు, కసాగో పాల్,బాబు,అమాస నాగేశ్వరావు, రెడ్డెప్ప, రహీమ్,చిరంజీవి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### ద్రావిడ విశ్వవిద్యాలయంలో కన్నడ విభాగం ఆచార్య జయలలిత ఆధ్వర్యంలో
## వచన పునః పఠనంపై ఉపన్యాస కార్యక్రమం

కుప్పం, ఆగస్టు 23, మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయం కన్నడ విభాగం ఆచార్య జయలలిత ఆధ్వర్యంలో వచన పున:పఠనం'' అన్న అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెంగళూరు ఆరట్స్ కళాశాల నుండి డా.రుద్రేష్ అడరంగి విచ్చేసి ప్రసంగిస్తూ... 13వ శతాబ్దం నుండి వచన సాహిత్యం ప్రారం భమైందని.. వచన సాహిత్యం ఎంత గొప్పదో వివరించారు. వచన సాహిత్యం చాలా గొప్ప గొప్ప విషయాలు చెప్తూ వచ్చిందని.. కొత్త కొత్త స్టడీస్కు వనరులగా ఉపయోగపడుతుందన్నారు. కేవలం సాహిత్యానికే కాకుండా భౌగోళిక శాస్త్రం, బయోలజీ, బాటనీ, సోషియాలజీ, పొలిటికల్ సైన్స్ వంటి వాటికి సంబందించి అనేక విషయాలకు కనెక్ట్ అవుతుం దన్నారు. ద్రావిడ భాషల్లో కంపారిటివ్ స్టడీస్కు మూలంగా ఉంటుంద న్నారు. అదేవిధంగా సృష్టిలోని అన్ని జీవాలకు మంచి చేసేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. వర్శిటీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఉప న్యాస కార్యక్రమాలను విద్యార్థినీ విద్యార్థులందరూ సద్విని యోగం చేసుకోవాలని వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి సూచిం చారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని వర్శిటీలో ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.



ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డీన్ ఆచార్య బి.ఎస్.శివ కుమార్ మాట్లాడుతూ... ఇలాంటి గొప్ప కార్యక్రమా లు నిర్వహించడం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కన్నడ విభాగం ఆధ్వర్యంలో ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరారు.ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని ఇతర రాష్ట్రాల నుండి విద్యార్థులు ఆన్లైన్ ద్వారా వీక్షించారు. అదేవిధంగా వారి సందేహా లను ప్రత్యేక ఉపన్యాసకులు డా.రుద్రేష్ అడరంగి నివృత్తి చేశారు. అనంతరం ప్రత్యేక వక్తగా విచ్చేసిన డా.రుద్రేష్ అడరంగిని వర్శిటీ తరపున శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు,పి ఆర్ ఓ దుర్గ ప్రవీణ్ పాల్గొన్నారు.

## జిల్లాలో 23 కాంట్రాక్ట్ లెక్చరర్ల పునరుద్దరణ

- డిఆర్ఓ



తిరుపతిటౌన్, ఆగస్టు 23, మనం న్యూస్: జిల్లాలో ఎనిమిది డిగ్రీ కళాశాలలో 23 మంది లెక్చర్ల ను 2023-24 విద్యాసంవత్సరంకు పునరుద్దరణ కు నేషనల్ రిసోర్స్ కమిటీ సమావేశంలో ఆమోదం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి కోదండ రామిరెడ్డి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో డి ఆర్ ఓ ఛాంబర్ నందు జిల్లా నేషనల్ రిసోర్స్ కమిటీ అధ్యక్షులు మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి కమిటీ సమావేశం నిర్వహించి ఆమోదం తెలిపారు. డి ఆర్ ఓ మాట్లాడుతూ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ వారి ఉత్తర్వుల మేరకు జిల్లాలో ఎనిమిది డిగ్రీ కళాశాల లలో అర్హత గల 26 మంది కి గానూ 23 మంది కాంట్రాక్టు లెక్చర్లకు జిల్లాలో ఆమోదం తెలుపుతూ మరో ముగ్గురిని జోన్ 3 కి కేటాయించినట్లు కమిటీలో ఆమోదం తెలియజేయడం జరిగిందని అన్నారు. లెక్చరర్లు అనుభవం వున్నవారే కావున విద్యా విధానంలో మంచి ప్రతిభ కనబరచాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత నిస్తున్న విషయం తెలిసిందేనని అన్నారు. ఈ కమిటీ సమావేశంలో కమిటీ నోడల్ అధికారి మరియు శ్రీకాళహస్తి డిగ్రీ కళాశాల ప్రిన్సపల్ శ్రీ లత, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ పుత్తూరు శ్రీనివాసుల రెడ్డి, సత్యవేడు సురేష్ బాబు, నాయుడుపేట మధుసూదన వర్మ, సూళ్లూరుపేట శంకర శర్మ, వెంకట గిరి అరుణకుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జిలెటిన్ స్టిక్ పేలి ఆవుకు తీవ్ర గాయాలు



కుప్పం, ఆగస్టు 23, మనం న్యూస్ : కుప్పం మండలం సంబంధించి మహమ్మద్ పురం పంచాయతీకి చెందిన కృష్ణాపురానికి చెందిన మురుగన్తన ఆవులను మేతకోసం పక్కనే ఉన్న అటవీప్రాంతానికి తోలుకెళ్లాడు. ఈ క్రమంలో ఆవు నోటి వద్ద తీవ్రంగా చీలిపోయిన స్థితిలో తిరిగి వచ్చింది.చిరుత దాడి చేయడంతో గాయమైందని మురుగన్భావించాడు. వేట గాళ్లు ఉంచిన జిలెటిన్ స్టిక్ పేలి ఆవుమూతికి గాయమై ఉంటుందని డీఆర్వో కృష్ణప్రసాద్ తెలిపారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ బిసిఎన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో యూనిఫాం విరాళం




కుప్పం, ఆగస్టు 23, మనం న్యూస్ : లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ , లియో ఫ్యూచర్ లియో అమిగోస్ , బి సి ఎన్ విద్య సంస్థల ఆధ్వర్యంలో విక్టరీ బోర్డింగ్ డెప్ అండ్ డం స్కూల్కు 40 వేలు విలువగల యూనిఫామ్ విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బి సి ఎన్ విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ సునీల్ రాజ్ మాట్లాడుతూ, ప్రత్యేక ప్రతిభా వంతుల విద్యార్థులకు మంచి సదుపాయాలను కల్పించి వారిని కూడా సమాజంలో మంచి స్థానాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి జోన్ ఛైర్ పర్సన్ మహేష్, ప్రెసిడెంట్ సత్యేంద్ర శేఖర్, సభ్యులు శివ ప్రసాద్, మతిన్, సతీష్, మణి , సుబ్రహ్మణ్యం, కృష్ణమూర్తి, గిరిధర్, స్కూల్ కరెస్పాండంట్ గోవింద రాజులు లియో క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- తహశిల్దార్ భాగ్యలక్ష్మి
- డ్వాక్రా గ్రూపు సంఘాలలోని సభ్యులకు ఎలాంటి లోటుపాట్లు ఉన్నా తమ దృష్టికి తెస్తే వాటిని తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటాం
- వెలుగు ఏపీఎం కోమలాదేవి

పాకాల, ఆగస్ట్ 23, మనం న్యూస్: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ లోకనాథం,జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీఓ ఎం.పి.ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రభాకర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కళ్యాణమస్తు 34,వాహన మిత్ర 247,చేయూత 426,కాపు నేస్తం 261,పెన్షన్లు 1441 వీటికి దరఖాస్తు ఆన్లైన్లో నమోదు చేసుకోవడం జరిగిందని,వీటిని కలెక్టర్,పిడి,డి.ఆర్.డి.ఏ కు పంపడం జరుగుతుందని తెలిపారు.తహశిల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మండలంలో నాలుగు రెవెన్యూ డివిజన్ లలో వీఆర్వోలు లేరు,మిగిలిన 19 సచివాలయాలలో తొమ్మిది మంది డిప్యుటేషన్ పై వెళ్లినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో మా




దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా వర్షాలు సమృద్ధిగా ఉండడం వల్ల కరెంటు కోతలు ఉండేవి కావు అని, ఈ సంవత్సరం వర్షా బావ పరిస్థితుల వల్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడిందని, దీనివల్ల ప్రజలు దృష్టిలో పెట్టుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. రైతులకు ఉచిత విద్యుత్తు పగటి పూటే ఇస్తున్నామని తెలిపారు.పశుసంవర్ధకశాఖ అధికారి మాట్లాడుతూ గత మూడు నెలల కాలంలో 497 మంది రైతులు సబ్సిడీ ధరలతో మూడు సంవత్సరాలకు ఒక పశువుకు నాలుగు వందల రూపాయలు ఇన్సూరెన్స్ చెల్లించడం జరిగిందని తెలిపారు.ఈ మూడు నెలల కాలంలో 2500 కేసులకు చికిత్స చేశామని,18748 దూడలు,మేకలు,గొర్రెలు లకు నత్తల నివారణ మందులు అందజేసిన మని తెలిపారు.ముప్పై నాలుగు వేల పశువులకు, మేకలకు, గొర్రెలకు,టీకాలు వేశామని అన్నారు.వెలుగు ఏపిఎం కోమలాదేవి మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సున్నా వడ్డీ రుణాలు నాలుగో విడత రెండు కోట్ల అరవై లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ అమౌంట్ మొత్తం నేరుగా డ్వాక్రా సభ్యుల అకౌంట్ లోకి జమవుతుందని చెప్పారు. జగనన్న తోడు కూడా వారి అకౌంట్లోనే నేరుగా జమవుతుందని అన్నారు.డ్వాక్రా గ్రూపు సంఘాలలోని సభ్యులకు ఎలాంటి లోటుపాట్లు ఉన్నా తమ దృష్టికి తెస్తే వాటిని తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటా మని అన్నారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ బాలింతలు, గర్భవతులకు సున్నా నుంచి ఆరు సంవత్సరాల లోపు రెండువేల మంది పిల్లలకు రకరకాల పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని చెప్పారు.మండలంలో 83 అంగన్వాడి సెంటర్లకు గాను 82చోట్ల అంగన్వాడి వర్కర్లు ఉన్నారని,దామలచెరువు సమీపంలో పోల్ శెట్టిగారిపల్లిలో ఒక అంగన్వాడీ వర్కర్ పోస్ట్ ఖాళీగా ఉందని తెలిపారు. పిల్లలకు అందించే స్కీములలో నిర్లక్ష్యం వహిస్తే తక్షణమే అంగన్వాడి వర్కర్లపై చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఈ.ఓ.పి.ఆర్.డి మాలతి,సింగిల్ విండో చైర్మన్ మునీశ్వర్ రెడ్డి,స్టేట్ బిసి కార్పొరేషన్ డైరెక్టర్ మబ్బునేని రఘుపతి,మండలంలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.



## తుడా ఛైర్మెన్‌గా.. తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

- మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో.. ఘనంగా సత్కరించిన పంచాయతీ ప్రతినిధులు
- అభినందనలు తెలుపుతూ సభ్యుల తీర్మానం
- ప్రగతి పథంలో అభివృద్ధి..సుదీర్ఘ కాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం
- చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



తిరుపతి రూరల్, ఆగస్టు 23, మనం న్యూస్: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడా) ఛైర్మెన్ గా బాధ్యతలు చేపట్టిన తిరుపతి రూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అభినందనలు వెల్లువెత్తాయి. బుధవారం రూరల్ ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డిని ప్రజా ప్రతినిధులు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు ఘనంగా సత్కరించారు. మండల ఎంపీపీకి క్యాబినెట్ హోదాలో తుడా ఛైర్మెన్ పదవి వరించడం పట్ల సభ్యులందరూ అభినందనలు తెలుపుతూ తీర్మానం చేశారు. ఈ క్రమంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం జగనన్న ఆశీస్సులతో, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో లభించిన తుడా ఛైర్మెన్ పదవికి వన్నె తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ద్వారా ప్రభుత్వ శాఖల్లో జవాబు దారీతనం పెరుగుతుందన్నారు. ఈ సమావేశం నిర్మాణాత్మకమైనదిగా అభివర్ణించారు.

### ప్రగతి పథంలో అభివృద్ధి...

తిరుపతి రూరల్ మండలం పరిధిలో ప్రగతి పథంలో అభివృద్ధి చేపట్టినట్లు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. సాధారణ సర్వసభ్య సమా వేశంలో చర్చకు వచ్చిన వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తుట్లు వెల్లడించారు. సుదీర్ఘ కాలంగా నెలకొన్న సమస్యలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. వేంకటపతి నగర్, పేరూరు, గాంధీపురం పంచాయతీలలో పరిష్కరించిన భూ సమస్యలు ఇందుకు నిదర్శనమన్నారు. ఇటువంటి భూ సమస్యలకు త్వరలో ముగింపు పలుకుతామని స్పష్టం చేశారు. తిరుపతి రూరల్ మండలం అభివృద్ధిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషిచేస్తానన్నారు. ప్రజావసరాల కోసం పరితపించి అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ప్రజా జీవితంలో పదవులు ఉన్నంత కాలం కాదు.. వ్యక్తిత్వం, సంస్కారం ఉన్నంత కాలం ప్రజలు ఆదరిస్తారని మా నాన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చెప్పారన్నారు. అందుకు అనుగుణంగా నడుచుకుంటానని వివరించారు. ముందుగా గత సమావేశంలో స్వీకరించిన వినతులకు.. చూపిన పరిష్కారాలను, చేపట్టిన అభివృద్ధిని అధికారులు తెలియజేశారు. అనంతరం విభాగాల వారీగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమీక్షించారు. పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, రెవెన్యూ, గ్రామ ఉపాధి హామీ పథకం, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ, హౌసింగ్, వైద్య ఆరోగ్యశాఖ వంటి తదితర విభాగాల వారీగా వివిధ అంశాలపై చర్చించారు. గ్రామీణ నీటి పారుదల శాఖ చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయాలని ఎంపీపీ కోరారు. గంజాయి, మత్తు పదార్థాల వాడకం నుంచి యువత ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అల్లరి మూకల ఆట కట్టించాలని తిరుచానూరు, తిరుపతి రూరల్ సీఐ లు శివప్రసాద్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డిలకు ఎంపీపీ సూచించారు. రాత్రి వేళల్లో పహారా పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు కూడా పోలీసులకు సంపూర్ణ సహకారం అందించాలని మోహిత్ రెడ్డి అన్నారు. ఏదేని అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ డయల్ 100,112 కు పిర్యాదు చేయవచ్చన్నారు. తిరుచానూరు పరిధిలో హిజ్రాల ఆగడాలు ఎక్కువగా ఉన్నాయని సమావేశంలో చర్చకు వచ్చింది. పిర్యాదులు అందితే తప్పక చర్యలు చేపడతామని పోలీస్ అధికారులు స్పష్టం చేశారు. గంజాయి రహితమే లక్ష్యంగా తిరుపతి రూరల్ మండలంలో చర్యలు చేపడతామన్నారు. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

### నూతన సర్పంచ్ లకు అభినందనలు..

నూతన సర్పంచ్ లుగా నియమితులైన వేదాంత పురం చెరుకుల జనార్ధన్ యాదవ్, గాంధీ పురం మన్నూరు లక్ష్మీలకు అభినందనలు తెలియజేశారు. సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులకు ఎంపిడిఓ పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రత్నమ్మ, వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి,యశోద,ఎంపిడిఓ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## కర్నాటక మద్యం స్వాధీనం



సోమల, ఆగస్టు 23, మనం న్యూస్ : సోమల మండలం ఆవులపల్లిలో అక్రమంగా విక్రయిస్తున్న కర్నాటక మద్యం స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్సై వెంకట నరసింహులు పేర్కొన్నారు ఎస్సై వివరాల మేరకు ఆవులపల్లెకు చెందిన తలారి నాగరాజ కర్ణాటక మద్యం అమ్ముతూ పోలీసులను చూసి పారిపోయాడు. మద్యం స్వాధీనం చేసుకుని ఆవులపల్లి బస్టాండు వద్ద నాగరాజును అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం పుంగనూరు కోర్టుకు పంపినట్లు ఎస్ఐ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, మద్యం సేవించి వాహనాలను నడిపినా కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ మండల ప్రజలకు సూచించారు.

## ముక్కంటిని దర్శించుకున్న తమిళనాడు ఐజి



శ్రీకాళహస్తి, ఆగస్టు 23, మనం న్యూస్: తమిళనాడు ఐ జి మురుగన్ బుధవారం శ్రీకాళ హస్తీశ్వరుని దర్శించుకున్నారు. అయన కురాష్ట్ర రైతు విభాగ ప్రధాన కార్యదర్శి, నగిరి నియోజ కవర్గ పరిశీలకులు చిందేపల్లి మధుసూదన్ రెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లను చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం తీర్థప్రసాదాలని అందజేశారు.

## రేవు శాంతారామ్ జె పవార్ కాంస్య విగ్రహావిష్కరణ



శ్రీకాళహస్తి, ఆగస్టు 23, మనం న్యూస్: మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్ శాంతా రామ్ రావు జె. పవార్ కాంస్య విగ్రహావిష్కరణ ను శుక్రవారం నిర్వహించనున్నారు. స్థానిక ద స్కూల్ ప్రాంగణం లో ఉదయం 9.00 గంటల నుండి 10 గంటల మధ్య విగ్రహావిష్కరణ చేయనున్నట్లు ప్రతాప్ రావు వి.పవార్, దస్కూల్ కరస్పాండెంట్ జనార్ధన్ రావు జె పవార్ లు తెలిపారు.

# ఏపీలో వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ తొలగించడం అన్యాయం

- ఏపీలో వాల్మీకులను ఎస్టీలుగా పునరుద్ధరించాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకుంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం
- ఉద్యమాలకు సిద్ధం కావాలని రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ పిలుపు

మదనపల్లి, ఆగస్టు 23, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 72 సంవత్సరాలుగా వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయకుండా ప్రభుత్వాలు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నాయని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో దేశమంతా వాల్మీకులు ఎస్టీలు ఎస్సిలుగా ఉంటే ఏపీలో మాత్రం బీసీలుగా ఎందుకు చేర్చారని రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ వ్యవస్థాపకులు దిల్ బాగ్ టాంగ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం మదనపల్లికు రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ కమిటీ బృందం విచ్చేశారు. మదనపల్లి ప్రెస్క్లబ్లో వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో వాల్మీకులపై ఎందుకు వివక్ష జరుగుతుందని, అంబేద్కర్ రాజ్యాంగం ఉల్లంఘనపై ప్రభుత్వ స్పందించాలన్నారు. ప్రభుత్వాలు స్పందించకుంటే ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని వారు హెచ్చరించారు. రాష్ట్రంలో మండల గ్రామస్థాయిలో వాల్మీకి బోయలను ఐక్యం చేసి, వాల్మీకి ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ పై ఉద్యమం చేస్తామ న్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా వాల్మీకుల జీవనశైలి మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణకై తాము అండగా ఉంటామని, దక్షిణాది రాష్ట్రాల పర్యటన అనంతరం ప్రణాళికను సిద్ధం చేసుకుని




ప్రభుత్వములపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. త్వరలో జాగో వాల్మీకి... చలో ఢిల్లీ జంతర్ మంతర్ పిలుపునిచ్చారు. దేశమంతా ఒకే రాజ్యాంగం, ఒకే చట్టాలు ఉండగా ఒకే సామాజిక వర్గానికి చెందిన బోయ వాల్మీకుల రిజర్వేషన్లలో వ్యత్యాసం ప్రభుత్వాలు గుర్తించి వెంటనే ఎస్టీ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపైన తమ సంఘం ఆధ్వర్యంలో ఇప్పటికే రాష్ట్రపతికి, గవర్నర్ కు వింత పత్రం ఇవ్వడం జరిగిందని, త్వరలోనే జిల్లా కలెక్టర్ల కు ఇవ్వడం జరుగుతు ందన్నారు. అయితే వాల్మీకులందరూ కూడా ఐకమత్యంగా సమస్యల పైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రీయ వాల్మీకి ధర్మస మాజ్ కమిటీ సభ్యులు బల్బీర్ సింగ్, అశోక్ మల్హోత్రా, ఆకాష్ రాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక నాయకులు గంపల గంగరాజు, వీరయ్య, వేణు, కావలి గంగులప్ప, పిల్లిల్ల రమేష్, ముని రామయ్య, నవీన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయితీపై ఉలవలు

సోమల, ఆగస్టు 23, మనం న్యూస్: ప్రత్యామ్నాయ పంట గా ఉలవ పంట సాగు చేయడానికి రాయితీపై విత్తనాల పంపిణీ చేస్తున్నట్లు వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి వెల్లడించారు. బుధవారం చౌడేపల్లి మండల కేంద్రంలో ఎంపీపీ గాజుల రామ్మూర్తి జడ్పిటిసి దామోదర్ రాజు లతో కలిసి రాయితీ ఉలవల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూవర్షాభావం కారణంగా వేరుశనగ పంట సాగు చేయని రైతులకు 80 శాతం రాయితీ పైన ఉలవ విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతోందని అన్నారు. ఉలవ విత్తనం ఒక క్వింటాలు పూర్తి ధర రూ.10800/-లు కాగా ప్రభుత్వ రాయితీ రూ.8640/-లు రైతు వాటా రూ.2160/-లుగా పేర్కొన్నారు. ఏడీఏ శివకుమార్ మాట్లాడుతూ ఒక ఎకరాకు 10 కేజీల విత్తనాలు వేయవలెనని సూచించారు. రాయితీ పోను10 కిలోల ఉలవలు విత్తనాలు రూ. 216/-ల కు రైతు పొందవచ్చని అన్నారు.ఉలవ పంట సాగు చేయదలచిన రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్ర సిబ్బందిని సంప్రదించి ఆధార్ కార్డు మరియు పట్టాదారు పాసు పుస్తకం చూపించి ఆన్లైన్ నందు పేరు నమోదు చేసుకొని విత్తనాలను పొందాలని కోరారు. ఉలవ విత్తనాలు తీసుకొన్న ప్రతి ఒక్క రైతు ఆగష్టు మరియు సెప్టెంబర్ మాసాల్లో విత్తుకోవాలి. ఉలవ పంట సాగు చేయడం వలన దిగుబడి, ఆదాయం వస్తాయి. అదే విధంగా పశుగ్రాసం పొందవచ్చును. మరియు నేల ఆరోగ్యం కుడా వృద్ధి చెందుతుందని చెప్పారు. ఉలవ పంట సాగు చేయదలచిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ కోరారు.ఈ కార్యక్రమంలో మంత్రి పీఏ మునితుకారం ఎంపీడీవో సుధాకర్ బాబు జే సి ఎస్ మండల కన్వీనర్ లుక్మిణమ్మ వైస్ లు ఎంపీపీ సుధాకర్ రెడ్డి, నరసింహా యాదవ్ ఎంపీటీసీలు, సర్పంచ్ లు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## పట్టణ వైయస్ఆర్‌సీపీ యువజన అధ్యక్షుడిగా తలపా దామోదర్ రెడ్డి నియామకం

శ్రీకాళహస్తి, ఆగస్టు 23, మనం న్యూస్ : పట్టణంలోని పానగల్‌కి చెందిన తలపా వెలాయుధం కుమారుడు తలపా దామోదర్‌రెడ్డిని శ్రీకాళ హస్తి పట్టణ యువజన విభాగం అధ్యక్షుడిగా ఎమ్మెల్యే బియ్యపు మదుసూద్ రెడ్డి నియమించారు. గతంలో యువజన విభాగం అధ్యక్షుడిగా వున్న మధు రెడ్డి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కావడంతోటి ఆ స్థానం ఖాళీగా ఉంది. దీంతో వై ఎస్ ఆర్ పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీని నమ్ముకుని నిబద్ధతతో పని చేస్తున్న తాలపా దామోదర్ రెడ్డికి వైయస్ఆర్‌సీపీ యువత అధ్యక్షుడి పదవి దక్కింది.ఎన్నికల సమయం దగ్గర పడు తున్న ఈ తరుణంలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని నిబదత్తో పార్టీ పటిష్ఠతకు పని చేయాలని ఎమ్మెల్యే బియ్యపు మసూద్ రెడ్డి సూచించారు. విశ్వాసం, నమ్మకంతో పని చేసే వారికి అడగ కుండానే తప్పక పదవులు వరిస్తాయని అన్నారు. దామోదర్ రెడ్డికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి బుధవారం నియామక పత్రాన్ని అందించారు.



# చంద్రయాన్ కేక్‌కు ఫస్ట్ ప్రైజ్

తిరుపతి, ఆగస్టు 23, మనం న్యూస్: జంక్ ఫుడ్స్ కన్నా మిల్లెట్స్ ఫుడ్ మిన్న అనే సందేశంతో మెప్మా సంస్థ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా మహిళలకు బేకరీ పుడ్స్ తయారీపై శిక్షణ ఇచ్చి చివరి రోజు బుధవారం స్థానిక శ్రీ బాలాజీ మెడికల్ అసోసియేషన్ భవనం నందు మెల్లెట్స్ తో బెస్ట్ పుడ్ తయారుచేసిన మహిళా మణుల కాంపిటీషన్ ఏర్పాటు చేశారు. ఇందులో మొదటి బహుమతి వరలక్ష్మి చేసిన చంద్రయాన్ కేకుకు దక్కింది. విజయవాడ నుంచి వచ్చిన అఖిలభారత మహిళా వ్యాపారవేత్తల సమైక్య. అధ్యక్ష కార్యదర్శులు రాధిక , అపర్ణ. తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది చాంబర్ ఆఫ్ కామర్స్. అధ్యక్షులు మోహన్ కుమార్ రాజు సెక్రటరీ వాసుదేవ , డైరెక్టర్ రఘురాం , మధు సూదన్, కృష్ణవేణిలతో పాటు. సభకు ప్రత్యేక అతిథులుగా రామచం ద్రారెడ్డి హాజరయ్యారు. దీంతో ఈ కాంపిటీషన్ కలర్ ఫుల్ గా సాగింది ఈ పౌష్టికాహార బేకరీ పుడ్స్. ద్వారా మహిళలు వ్యాపార రంగంలో ఆర్థికంగా స్థిరపడవచ్చునన్నారు. నేడు సమాజంలో దొరికే జంక్ ఫుడ్స్ కన్నా పౌష్టిక విలువలతో కూడిన మిల్లెట్స్ ఫుడ్ మిన్న అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఇందులో పాల్గొన్న ప్రతి మహిళ చేసిన బేకరీ ఫుడ్స్ రుచికరంగా ఉన్నాయని , కానీ కొందరికి బహుమతులు నిర్ణయించాం కనుక గెలుపొందిన మహిళా మణులకు ఈ బహుమ తులను అందజేశారు. వన్, టూ , త్రీ ప్రైజులు వరలక్ష్మి , కవిత, తనుజలకు దక్కగా వీరితోపాటు కవిత , శకుంతల, గీత, మహాలక్ష్మి, మాలతీలు కన్సోలేషన్. గిఫ్ట్‌లను కైవసం చేసుకున్నారు పాల్గొన్న ప్రతి మహిళకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేశారు.



# నిర్ణీత గడువులోగా భూసేకరణ చేపట్టాలి

- జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్



అనంతపురం, ఆగస్టు 23, మనంన్యూస్ : జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి నిర్ణీత గడువులోగా భూసేకరణ చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పలు జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, ఆర్అండ్బి, ఏపీఐఐసి, అహుడా, ఇతర ప్రభుత్వ శాఖల కార్యాలయాలకు మరియు సంక్షేమ హాస్టల్ ల భవనాలకు భూముల కేటాయింపు విషయమై వేగవంతంగా భూసేకరణ చేపట్టాలన్నారు. అధికారులు ప్రత్యేక దష్టి పెట్టి ఆలస్యం కాకుండా వివిధ ప్రాజెక్టులకు సకాలంలో భూసేకరణ చేపట్టాలన్నారు. భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు మధుసూదన్, నిశాంత్ రెడ్డి, రవీంద్ర, ఏపిఐఐసి జడ్ఎం వరప్రసాద్, హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిటిడబ్ల్యువోఅన్నాదొర, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిల్డప్‌లు ఆపి.. కాలనీల్లో సమస్యల వైపు చూడండి

- టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్



ధర్మవరం, ఆగస్టు 23, మనంన్యూస్ : వైసిపి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రతి రోజు గుడ్ మార్నింగ్ పేరుతో హడావుడి చేస్తుంటారని, అయితే కాలనీలలో ప్రజా సమస్యలు అలాగే ఉన్నాయని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని 3వ వార్డులో శ్రీరామ్ భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో శ్రీరామ్‌కు స్థానిక దేశం నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీరామ్ వారితో కలసి ఇంటింటా తిరిగారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన మినీమ్యానిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ముందుకు సాగారు. సూపర్ సిక్స్ పథకాల ఉద్దేశ్యం వాటి వలన కలిగే లబ్ధిని ప్రజలకు వివరించారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే ముఖ్యంగా మహిళలకు అమలయ్యే పథకాల గురించి తెలియజేశారు. కాలనీ ప్రజలు తమ సమస్యలు శ్రీరామ్ దష్టికి తీసుకొచ్చారు. రోడ్లు అ. ద్వాన్నంగా ఉన్నాయని, విద్యుత్ స్థంబాలు ఎక్కడబడితే అక్కడున్నాయని, వైర్లు కిందకి వేలాడుతున్నాయని చెప్పారు. వాటన్నింటినీ శ్రీరామ్ పరిశీలించారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ. ప్రతి రోజు గుడ్ మార్నింగ్ పేరుతో ప్రజలకు వద్దకు వెళ్తానని చెప్పే ఎమ్మెల్యే కేతిరెడ్డికి ఈ సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పట్టణంలో 1నుంచి10వ వార్డుల్లో చాలా చోట్ల ఇలాంటి సమస్యలే ఉన్నాయన్నారు. వీటిని ఎందుకు పరిష్కరించలేదన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న హడావుడి అంతా సోషియల్ మీడియాలో క్రేజ్ కోసమేనని ఆన్నారు. పట్టణంలోనే రోడ్ల పరిస్థితి ఇలా ఉంటే గ్రామీణ ప్రాంతాల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చన్నారు. విద్యుత్ స్థంబాల విషయంలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## అనువుగాని చోట రోడ్డు నిర్మాణమా..?

- దళితుల పొలాలే టార్గెట్ చేసారా..?
- కోర్టు మెట్లెక్కిన బాధితులు
- వివాదాస్పదంగా తాండా రస్తా



ముదిగుబ్బ, ఆగస్టు 23, మనంన్యూస్ : అనువుగాని చోట రస్తా నిర్మాణంపై తీవ్ర వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. బడుగు, బలహీన వర్గాలకు చెందిన భూములే టార్గెట్ చేస్తున్నారంటూ బాధితులు విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. చేసేది లేక కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకోవాల్సిన దుస్థితి దాపురించిందని బాధితుల వాదన. కట్ చేస్తే.. ముదిగుబ్బ మండలం జొన్నల కొత్తపల్లి తండాను జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు మంగళవారం సందర్శించారు. అనంతరం రహదారి ఏర్పాటు కొరకు స్థల పరిశీలన నిమిత్తం రైతులతో కలిసి రస్తా ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ విషయమై తండాలోని ఆర్డిటి కమ్యూనిటీ హాల్‌లో గ్రామసభ నిర్వహించి స్థానిక ప్రజా ప్రతినిధులు, తండావాసులు, పంచాయతీరాజ్, సర్వే, ఆర్అండ్ బి, రెవెన్యూ తదితర శాఖ అధికారులతో కలెక్టర్ చర్చించారు. కాని ఈ చర్చలో భాగంగా గతంలో తాండవాసులకు రోడ్డు సౌకర్యం కోసం 2కోట్ల రూపాయల వ్యయంతో అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి నిర్మించడం జరిగింది. అత్యవసర సమయంలో అంబులెన్స్ వెళ్లేందుకు అనుకూలంగా వుంది. అయినా కూడా కొంతమంది రాజకీయ నాయకుల ప్రోద్బలంతో కలెక్టర్‌ని తప్పు దోవ పట్టించడానికి ఈ దారిని ప్రత్యేకంగా చూపించడం జరిగిందని బాధితుల వాదన. కలెక్టర్‌కి చూపించిన దారి సౌకర్యంగా లేదని రైల్వే బ్రిడ్జి కేవలం 6 అడుగులు ఎత్తులో ఉంది. ఈ రహదారి ఆటోలు పోవు అంబులెన్సులు వెళ్ళవు అనవసరంగా రైతులకు, ప్రభుత్వానికి నష్టం వాటిలోతుందని బాధిత రైతులు వాపోతున్నారు. అంతేకాకుండా గతంలో ఉన్న రోడ్డుని పునర్నిర్మాణం కొరకు రైతులు తమ సొంత భూమిని నిస్వార్థంగా ఇస్తామని కోరారు. కొంతమందికి చిన్నకారు రైతులు తనకున్న భూములు రోడ్డుకు వెళితే మాకు ఆత్మహత్య శరణ్యమని వీరనారప్ప, నారాయణస్వామి, నాగేశ్వరి, నిర్మల, బ్రహ్మానంద రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లయ్య తదితరులు వాపోతున్నారు.

## ధర్మవరాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుతాం

- ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



ధర్మవరం, ఆగస్టు 23, మనం న్యూస్ : దర్మవరాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుతామని ఇందుకు ప్రజల సహాయ సహకారాలు ఎంతో అవసరమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని పాఠశాలలు, కళాశాలలు,వివిధ వార్డుల సచివాలయాల వారు కూడా ప్లాస్టిక్ ని సేకరించి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి దగ్గరుండి సేకరించబడిన ప్లాస్టిక్‌ను తూకాలు వేయించారు.ఈ సందర్భంగా పట్టణంలోని శివానగర్ కు చెందిన బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వారు అత్యధికంగా 1,093 కేజీల ప్లాస్టిక్ సేకరించి ప్రథమ బహుమతిగా 50వేల రూపాయలు అందుకున్నారు. అదేవిదంగా జీవన్ జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వారు ద్వితీయ బహుమతిగా రూ.30వేల రూపాయలు, కొత్తపేటలోని ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వారు తతీయ బహుమతిగా 20వేల రూపాయలు అందుకున్నారు. అదేవిదంగా దుర్గా నగర్ సచివాలయం-2 వారు మొదటి బహుమతిగా రూ.50వేలు, ఎల్‌సికె పురం సచివాలయం వారు ద్వితీయ బహుమతిగా రూ.30వేలు, 11వ వార్డు బోయవీధి సచివాలయం వారు మూడవ బహుమతిగా రూ.20 వేలు నగదును ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థల ద్వారా మూడు టన్నులు, సచివాలయాల ద్వారా నాలుగున్నర టన్నుల ప్లాస్టిక్ రావడం జరిగిందని తెలిపారు. ప్లాస్టిక్ రహిత పట్టణంగా ధర్మవరాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరికీ ఉందన్నారు. ప్లాస్టిక్ వాడటం వల్ల ఎన్నో అనర్థాలు కలుగుతున్నాయన్నారు. కనుక పర్యావరణాన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత ప్రజలకు ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్లు వేముల జయరాం రెడ్డి షేక్ శంషాద్ బేగం, కమిషనర్ బండి శేషన్న, పలువురు వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, మున్సిపల్ మేనేజర్ ఆనంద్, టీపిఆర్వో సుబ్బరాయుడు, ఇంజనీరింగ్ విభాగం ఈఈ. సత్యనారాయణ, డిఈ. వన్నూరు స్వామి, సానిటరీ ఇన్స్పెక్టర్లు మహబూబ్ బాషా, శాంసన్, పార్థసారథి, నాలుగు డివిజన్ల మేస్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

- ఈఆర్ఓలు, రాజకీయ పార్టీ ప్రతినిధులను సూచించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



నంద్యాల, ఆగస్టు 23, మనం న్యూస్: లిస్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఓటర్ల ఇంటింటి పరిశీలనపై బిఎల్ఓలకు మరోసారి శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో ఓటర్ల జాబితా తయారీ, ఇంటింటికి వెళ్లి ఓటర్ల ధ్రువీకరణ తదితర అంశాల మీద వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, అన్ని నియోజకవర్గాల ఈఆర్వో, ఏఈఆర్వోలు, సిపిఐ పార్టీ తరపున బాబా ఫక్రుద్దీన్, సిపిఐఎం ప్రతినిధి రమేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ తరపున శివరామిరెడ్డి, వైయస్సార్ సిపి పార్టీ తరపున అనిల్ అమతరాజ్, సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపక ల్పనకు బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల ధ్రువీకరణ తదితర అంశాల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. బిఎల్ఓలు ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను పరిశీలిస్తున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను భాగస్వామ్యం చేయాలన్నారు. సుమోటోగా డబుల్ ఓటర్లను తొలగించకుండా ఫామ్ 7 ద్వారా అవసరమైన ఫార్మేట్లలో పూ రించి ప్రత్యేక దస్త్రాల్లో భద్రపరచాల న్నారు. వలస వెళ్లిన ఓటర్లు డూప్లికేషన్ కాకుండా ఇన్స్ట్రక్షన్స్ ఇచ్చి వెరిఫై చేయించాలని కలెక్టర్ ఆదేశిం చారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని ఫైళ్లు ప్రాపర్‌గా మైంటైన్ చేస్తూ ఈసీఐ అధికారులు అడిగిన వెం టనే విశదీకరించేలా సిద్ధం చేసుకోవాల న్నారు. ఒకే కుటుంబంలోని కుటుంబ సభ్యుల ఓట్లు వేరు వేరు పోలింగ్ స్టేషన్లో ఉండకుండా ఒకే పోలింగ్ స్టేషన్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని మరోసారి కలెక్టర్ ఈఆర్ఓలను ఆదేశించారు.

## చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతం

- ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు
- బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల బందం



నందికొట్కూరు ప్రతినిధి, ఆగస్టు 23,(మనం న్యూస్) : భారత దేశంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్ -3 మిషన్ ల్యాండర్ మాడ్యూల్ జాబిల్లి దక్షిణ ధ్రువంపై బుధవారం విజయవంతంగా అడుగుపెట్టిన సందర్భంగా స్థానిక బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల డైరెక్టర్స్, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపక బందం విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ వి.న్ సత్యనారాయణ మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఆంధ్రప్రదేశ్లోని శ్రీహరికోట నుంచి గత నెల 14వ తేదీన చంద్రయాన్-3 మిషన్ ప్రయోగించి 41 రోజులు ప్రయాణం చేసి బుధవారం జాబిల్లిపై విజయవంతంగా అడుగుపెట్టడం పట్ల ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. జయె భారత్, జయె ఇస్రో అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ సూది రెడ్డి రమేష్ రెడ్డి, శ్రీనాథ్, సరళ దేవి, కళాశాల ప్రిన్సిపల్ జాన్ ఎలీషా బాబు అధ్యాపక బందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్చువల్‌గా సోలార్ పవర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన

- జిల్లా కలెక్టర్ జిలాని ముజీర్ సుమన్, ఎంపీ పోచ బ్రహ్మారెడ్డి



బేతంచర్ల ఆగస్టు23, మనం న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూతనంగా సోలార్ పవర్ ప్రాజెక్టు 2 వేల ఎకరాలలో నిర్మాణం కోసం నంద్యాల జిల్లా ఏర్పాటులొ భాగంగా నంద్యాల జిల్లాలో బేతంచర్ల మండలంలో మద్దవరం గ్రామంలో ఏర్పాటు కోసం ఏపీ జనతా ఎన్ పి హెచ్ వారి చే టవర్ ప్రాజెక్టుకు ఒప్పందం కార్యక్రమం స్క్రీన్ ఏర్పాటుచేసి జిల్లా కలెక్టర్ జిలాని ముజీర్ సుమన్ ఎంపీ పోచ బ్రహ్మారెడ్డి జిల్లా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి మున్సిపల్ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంపీ జిల్లా కలెక్టర్‌ను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పలకరిస్తూ అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో నంద్యాల జిల్లా లో సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం చాలా శుభదినం అన్నారు సోలార్ ఏర్పాటు చేయటం ద్వారా మనకు బొగ్గు మొదలగు వాటి వాడకాలు అవసరం లేకుండా సూర్యకాంతితో సూర్యకాంతితొ ఏర్పాటు చేసుకోవడం పవర్ వాడుకోవచ్చని సోలార్ ద్వారా ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని గ్రామాలలో సోలార్ నిర్మాణానికి భూమి ఇచ్చిన రైతులకు సంవత్సరానికి 30 వేలు అందిస్తామని 30 సం,, ఏపీ జనతా ఎన్ పి హెచ్ సంస్థల నుండి ప్రభుత్వం అందిస్తున్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి ఎంపీడీవో వెంగన్న వివిధ శాఖలకు సంబంధించిన మండలధికారులు వైసిపి నాయకులు బాబుల్ రెడ్డి వైస్ కాజా హుస్సేన్ మూర్తు జావలి సీతారామచంద్రడు బీరోలు నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చంద్రయాన్ 3 విజయవంతం

- ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు




కర్నూలు ఆగస్టు 23, మనం న్యూస్: చంద్రయాన్ 3 విజయవంతం ఇస్రో శాస్త్రవేత్తలకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయం దేశం గర్వించే మహత్తర క్షణాలు భారత్ సరికొత్త చరిత్ర సష్టించింది అమతకాలంలో తొలి ఘనవిజయం ఇది జాబిల్లి దక్షిణ ధ్రువం పై భారత్ అడుగు పెట్టింది ఈ క్షణం కోసం దేశంలోనే 140 కోట్ల ప్రజలు ఎదురుచూసి అభినందనలు తెలియజేశారు.

## చంద్రయాన్-3 విజయవంతంపై సంబరాలు




డోన్, ఆగస్టు 23, (మనం న్యూస్): డోన్ పట్టణంలో పాత బస్టాండ్ నందు బిజెపి నాయకులు ఆధ్వర్యంలోచంద్రయాన్-3 విజయవంతంగా ల్యాండ్ చేసిన మన శాస్త్రవేత్తలకు కతజ్ఞతలు. భారత దేశాన్ని విశ్వవ్యాప్తంగా కీర్తి ప్రతిష్టలు తెచ్చిన మన ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపిన బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షులు బుడ్డ శ్రీకాంత్ ఇలాంటి ఎన్నో విజయాలు తీసుకురావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వడ్డే మహారాజ్, ఆర్మీ రామయ్య, బోయ బాలకష్ణ ,నాగరాజు, వినోద్ కుమార్, వీరేష్, మొదలగువారుపాల్గొన్నారు.

## జగనన్న పాలనపై ప్రజలకు నమ్మకం ఉంది

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



గార్లదిన్నె, ఆగస్టు 23, మనంన్యూస్ : గడపగడపలో జగనన్న పాలనపై ప్రజలకు నమ్మకం ఉందని, అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమం అందుతున్నాయని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. మండలం పరిధిలోని బూదేడు, సంజీవపురం, కష్ణాపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతితోపాటు జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్ళి నవరత్నాల ద్వారా ప్రభుత్వం నుంచి ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకుంటూ పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైయస్సార్సీపి ప్రభుత్వం నాలుగున్నర ఏళ్ల కాలంలో బడుగు బలహీన వర్గాల వారికి అందజేసిన సంక్షేమ ఫలాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని, ప్రభుత్వం సంక్షేమం, అభివద్ధికి సమప్రాధాన్యం ఇస్తోందన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలో జరగని విధంగా జగనన్న ప్రభుత్వంలో అర్హత గల ప్రతి గడపకూ సంక్షేమ పథకాల ద్వారా రూ.లక్షల్లో లబ్ధి చేకూరుతుందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, రాష్ట్రంలో సాధించిన ప్రగతిని సాటిచెప్పాలని వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ఐక్యంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ కణంపల్లి నరేందర్ రెడ్డి, ఎంపీపీ వెంకట్ నారాయణ, బుదేడు సర్పంచ్ శివాంజనేయులు మండల నాయకులు, సచివాలయ అధికారులు, వాలంటీర్లు, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతోంది

- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



రాప్తాడు, ఆగస్టు 23, మనంన్యూస్ : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి గ్రామం అభివద్ధి చెందుతోందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లి గ్రామంలో నూతన సచివాలయం భవనాన్ని జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మతో కలిసి ప్రారంభించారు. ఆనంతరం రాప్తాడు మండల కేంద్రంలో సచివాలయం-1, సచివాలయం-2 నూతన సచివాలయ భవనాలను ప్రారంభించారు. అలాగే ఎం.చెర్లోపల్లి గ్రామంలో నూతన రైతు భరోసా కేంద్రం, నూతన వైయస్సార్ ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. మరూరు గ్రామంలో నూతన రైతు భరోసా కేంద్రం, నూతన వైయస్సార్ ఆరోగ్య కేంద్రం ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాల వ్యవస్థ ఏర్పాటుతో ప్రజల ఇళ్ల వద్దకే పాలన అందిస్తున్నారని తెలిపారు. అభివద్ధితో పాటు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. 98 శాతానికి పైగా కుటుంబాలకు పథకాలు అందాయన్నారు. మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, చైర్మన్లు,డైరెక్టర్లు,వార్డ్ మెంబర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే శిల్పా

మహానంది, ఆగస్టు 23, మనం న్యూస్ : ప్రజా సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ దేయమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. బుధవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామం లో రెండవ రోజు నిర్వహించిన 123 వ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొన్నారు. ముందుగా వైసీపీ నాయకులు ఒంటెద్దు వీరారెడ్డి, కార్యకర్తలు, ప్రజలు ఎమ్మెల్యే శిల్పా ను ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా గ్రామంలోని ప్రతి గడప – గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి నాలుగేళ్ల పాలనలో అందించిన సంక్షేమ బుక్‌లను అందించి ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించడం జరిగింది. అనంతరం ఆయా వీధుల్లో స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు పరిష్కరించాలని తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభు



త్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మహిళలకు తోడుగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న చేయూత, జగనన్న తోడు, వైఎస్సార్ ఆసరా వంటి మ హిళలు



ఆర్థికంగా ఉన్నత స్థానంలో నిలుపుతాయని తెలి పారు. అనంతరం ప్రతి ఇంటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరించారు.ఎమ్మెల్యే శిల్పాను రాబోయే ఎన్నికల్లో మమ్మల్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీషన్ డైరెక్టర్ నాగభూపాల్ రెడ్డి, మహానంది తాహసిల్దార్ జనార్ధన్ శెట్టి, ఎంపీడీవో శివ నాగజ్యోతి, మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ నాగేంద్ర ప్ర సాద్, జెడ్పి టిసి కెవిఆర్ మహేశ్వర్ రెడ్డి,మహానంది దేవస్థానం చైర్మన్ కొమ్మా మహే శ్వర్ రెడ్డి, సర్పంచ్ శ్రీలక్ష్మి, ఎంపీటీసీ స్వరూప,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 భారతీయులకు గర్వ కారణం

- శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు అవగాహన



ఆదోని, ఆగస్టు 23 మనం న్యూస్: భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 కార్యక్రమం దిగ్విజయం కావాలని బుధవారం పట్టణంలోని శ్రీ చైతన్య-1, శ్రీ చైతన్య-2 పాఠశాలలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హరికష్ణ,గౌసియా ఖానమ్ మాట్లాడుతూ ముందుగా చంద్రయాన్-3 తయారు చేయడానికి కషి చేసిన భారత సైంటిస్టులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.చంద్రుడుపై కాలు మోపుతున్న చంద్రయాన్-3 కార్యక్రమాన్ని వీక్షించేందుకు కోట్లాది మంది భారతీయులు ఎంతో ఆసక్తితో, ఉత్కంఠతను నెలకొందని చెప్పుకొచ్చారు.ఇస్రో చైర్మన్ సాయినాథ్,ప్రాజెక్ట్ డైరెక్టర్ వీరముద్వేల్, విఎస్ఎస్సి డైరెక్టర్ ఉన్నికష్ణ నాయర్, విఆర్ఏసి డైరెక్టర్ శంకర్ వీరి ప్రోత్సాహం కషితోనే చంద్రయాన్-3 ఉద్దేశం,చంద్రునిపై ఆక్సిజన్ మరియు నీటిని కనుగొనడం,చంద్రునిపై శాశ్వతమైన కాలనీ నిర్వహించేందుకు చేస్తున్న అధ్యయనమని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి ఏడాది ఎన్ఏఎస్ఏ ప్రాజెక్టులను విద్యార్థులతో చేయించి, ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు వారికి పంపడం జరుగుతుందన్నారు. ప్రపంచంలో ఎందరో విద్యావంతులు ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టుకు పంపిస్తున్నారని, అందులో శ్రీ చైతన్య పాఠశాల నుంచి 75 శాతం ప్రాజెక్టులను ఎంపిక చేయబడతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏవో అశోక్ కుమార్, అకాడమిక్ డీన్ వీరారెడ్డి, మెహబూబ్ అలీ, విజయలక్ష్మి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్ర కేసరి జయంతి



డోన్, ఆగస్టు 23,(మనం న్యూస్): డోన్ పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాతపేట యందు ఆంధ్ర కేసరిటంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో ప్రకాశం చిత్ర పటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ 1872 ఆగస్టు 23న ప్రకాశం పేద కుటుంబంలో జన్మించినప్పటికీ చదువు పట్ల ఆసక్తి ఉండడం వల్ల మెట్రిక్యు లేషన్ పూర్తి చేసి, బారిష్టర్ చదివి న్యాయవాద వత్తిని చేపట్టారు. ఆ తర్వాత స్వాతంత్ర్య పోరాటానికి మద్దతు ఇచ్చి, గాంధీవెంట నడిచారు. స్వాతంత్ర్యానంతరం ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన మొదటి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, శ్రీవెంకటేశ్వర విశ్వ విద్యాలయం స్థాపించడం, ప్రాజెక్ట్ లను స్థాపించడంలాంటి అభివద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఆయన పేరు మీద ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేశారు. కష్ణానదిపై కట్టిన ఆనకట్టకు ప్రకాశం బ్యారేజ్ అని నామకరణం చేశారు.వివిధ ప్రాంతాల్లో ప్రకాష్ నగర్, ప్రకాశం మ్యూజియంలను నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, శివ ప్రసాద్, వెంకటరమణ, లక్ష్మయ్య, రవిశేఖర్, వెంకట లక్ష్మి,బాబు, అనంత శ్రీనివాసులు, రాధ, అల్లిపిర, రఘునాథ్, ఎస్తే రమ్మ, లక్ష్మీకాంతరెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, విజయకు మార్, సుభాన్, శ్రీనివాసులు, జయ సుబ్బరాయుడు, శివన్న, సురేష్, ఆదినారాయణ, లీలావతమ్మ సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, భారతి, లక్ష్మీ ప్రభావతి, హు స్సేన్ భాను, ముని రాజు, ప్రసాదరావు, మహేష్, అల్లిపిర, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి : ఎమ్మెల్యే శిల్పా



మహానంది ఆగస్టు, 23 మనం న్యూస్: నిత్యం ఏదో ఒక అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని శ్రీశైలని యోజక వర్గపు ఎమ్మెల్యే శిల్పా చక్ర పాణిరెడ్డి తెలిపారు. బుధవారం తిమ్మాపురంలోని ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాల న్నారు. బాలిం తలకు, గర్బినిలకు ఎలాం టి వైద్య సేవలు అం దిస్తున్నారని డాక్టర్ భగవాన్ దాసును అడిగి తెలుసుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు పుల్లయ్య క్రీడా సామాగ్రి వితరణ



కర్నూలు ఆగస్టు 23, మనం న్యూస్: జిల్లాలోని కర్నూలు, కల్లూరు, చిప్పగిరి మండలాలకు చెం దిన మిలిటరీ కాలనీ, పసుపల,శరీన్నగర్, కల్లూరు,అర్ధవీడు, చిప్పగిరీ మండలంనేమకల్లు గ్రామాలకు చెందిన ఏడు ప్రభు త్వ పాఠశాలలకు రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి పుల్లయ్య క్రీడా సామాగ్రి వితరణ చేశారు. బుధవారం అబ్బాస్ నగర్ లోని పాఠశాలలో ఆయన సామాజిక సేవలో భాగంగా తన వంతు కషిగా ప్రభుత్వ పాఠశాలల కు క్రీడా సామాగ్రి వితరణ చేసినట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులను ఆకట్టుకోవడంలో ఆట స్థలాలు ,క్రీడా సామాగ్రి ఉపయోగపడతాయని.ఆ దిశగా వారికి అందుబాటులో క్రీడా సామాగ్రిని, క్రీడా మైదానాలను ఉంచగలిగితే విద్యార్థులు ఆసక్తి కనబరిచే క్రీడల్లో పాల్గొనేం దుకైనా పాఠశాలలకు ప్రతిరోజు హాజరవుతారని ఆయన అభి ప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చ దువుతో పాటు క్రీడల్లో రాణించి శారీరక సౌష్టవంతో పాటు మే.దస్సును పెంచుకునేలా సామాజిక సేవను అందించేందుకు ర వీంద్ర విద్యా సంస్థలు ముందు ఉంటాయని ఆయన తెలిపారు. ప్రతి పాఠశాలకు సుమారు రూ.7000 విలువచేసే క్రీడా సామా గ్రిని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో సుదూర ప్రాంత మైన చిప్పగిరి మండలం నేమకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. కార్యక్ర మంలో రవీంద్ర విద్యా సంస్థల ఉపాధ్యాయ బందం ప్రభాకర్ మద్దిలేటి నేమకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ముల్లా మహమ్మద్ భాష పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ నిధుల తరలింపు

- ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రులకు 80శాతం
- ప్రభుత్వ ఆసుపత్రులకు 20 శాతం
- అయోమయంలో ప్రభుత్వ అధికారులు

కర్నూలు, ఆగస్టు 23, మనం న్యూస్ బ్యూరో: పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా భారీ ఎత్తున నిధులు కేటాయిస్తోంది. అయితే ఈ నిధులు ఎక్కువగా ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రులకు తరలి వెళ్తున్నాయి .రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ హాస్పటల్ కంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే సిబ్బంది అధికంగా ఉన్నప్పటికీ పేదలకు వైద్య సేవలు అందించడంలో వెనుకబడ్డారని ఆరోపణ వినిపిస్తున్నాయి.ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ తదితర పథకాల కింద వేలాది మంది చికిత్స పొందుతున్నారు. దీంతో కోట్లాది రూపాయల ప్రభుత్వ నిధులు ప్రైవేటు ఆసుపత్రులకు తరలిపో తున్నాయి సుమారు 3500 రకాల జబ్బులకు ఆరోగ్య శ్రీ పథకం వర్తిస్తుది.దీంతో అన్ని వస్తువులు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల కంటే ప్రైవేట్ ఆస్పత్రి వైపు మొగ్గుచూపడం ప్రస్తుతం ప్రధాన చర్చనీయాంశంగా మారింది ఇప్పటివరకు సుమారు ఆరోగ్య శ్రీ పథకం కింద 18 లక్షల మంది లబ్ధిదారులకు ఏడు కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. అలాగే వైయస్సార్ ఆరోగ్యస ఆసరా పథకం కింద 9 లక్షల పైగా లబ్ధిదారులకు 580 కోటి రూపాయలను మంజూరు చేశారు అందులో 80 శాతం నిధులు ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రులకు, 20 శాతం నిధులు మాత్రం ప్రభుత్వ ఆసుపత్రులకు వెళుతున్నట్లు సమాచారం .ఇదే విషయమై రెండు రోజుల క్రితం నంద్యాల జిల్లాలో జరిగిన జిల్లా వైద్యాధికారుల సమావేశంలో కలెక్టర్ మనజీర్ జిలాని సమూహం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలను విస్తతంగా తీసుకెళ్లాలని వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ ఆదేశించారు.ప్రైవేట్ నెట్వర్క్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డా.జప్పూళ్ల, జిజిహెచ్ సూపరింటెండెంట్ వరప్రసాద్, ఆరోగ్యశ్రీ డిస్టిక్ కోఆర్డినేటర్ రూపేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ నిధులు కేవలం 18 శాతం మాత్రమే వస్తున్న నేపథ్యంలో. ప్రైవేట్ నెట్వర్క్ ఆస్పత్రులకు దీటుగా వైద్యాధికారులు పనిచేసి కనీసం 50 శాతం ఆరోగ్య శ్రీ నిధులు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే వ్యాధులన్నీ ఎన్రోల్ చేయాలన్నారు. రోగులకు ఆరోగ్యశ్రీ ఆర్థిక ప్రయోజనం కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఆ మేరకు లక్ష్యాలు సాధించేలా కషి చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. పిహెచ్ పరిధిలో ప్రతిరోజు ప్రసవాల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులకు ఎంతమంది వెళ్తున్నారు, ప్రైవేట్ ఆస్పత్రులకు ఎంతమంది వెళ్తున్నారనే అంశాలపై ఆరా తీసి రోజువారి నివేదికలు పంపించాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఏ కారణం చేత ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాల్సి వచ్చిందనే అంశాలపై అన్వేషించి నివేదికలు ఇవ్వాలన్నారు. ఇందుకోసం ఏఎన్ఎం, ఆశ వర్కర్లను వివరాలు సేకరించేందుకు వినియోగించాలని డిఎంహెచ్ఓను కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలకు ఇబ్బందులు ఎదురైతే సామాజిక ఆరోగ్య కేంద్రాలకు, ఏరియా హాస్పిటల్ లకు తరలించాలన్నారు. నాడు నేడు కింద ప్రభుత్వ ఆసుపత్రులను అభివద్ధి చేయడంతో పాటు ఆరోగ్య సిబ్బంది కొరత లేకుండా అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుందన్నారు. రోగులకు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్‌కు ఆరోగ్య మిత్రలు అనుసంధానకర్తలుగా వ్యవహరించి ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన ప్రతి పేషంటును ఆరోగ్యశ్రీ కిందికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్య మిత్రలు, డిఎంహెచ్వో, జిహెచ్ సూపరింటెంట్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ సమన్వయం చేసుకొని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలను విస్తతంగా తీసుకువెళ్లేందుకు కషి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

## శ్రీ మఠం హుండీ ఆదాయం రూ.2.40 కోట్లు



మంత్రాలయం, ఆగస్టు 23,(మనం న్యూస్) : రాఘవేంద్ర స్వామి మఠం ఆగస్టు నెల 22 రోజుల హుండీ ఆదాయం రూ.2 కోట్ల, 40 లక్షల, 63 వేల, 919 నగదు, 65 గ్రాముల బంగారు , 85 గ్రాముల వెండి సమకూరినట్లు మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాస్ రావు బుధవారం తెలిపారు.

## ఆర్ఇ పవర్ ప్రాజెక్ట్‌ల శంకుస్థాపన



నంద్యాల ప్రతినిధి, ఆగస్ట్ 23. మనం న్యూస్: నంద్యాల జిల్లా పాణ్యం మండలం కందికాయ పల్లి గ్రామంలో ఏఎం గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ ద్వారా ఆర్ఇ పవర్ ప్రాజెక్ట్‌ల శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, నంద్యాల ఆర్డీవో శ్రీనివాసులు, ఏఎం గ్రీన్ ఎనర్జీ ప్రతినిధి రాయల్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడుల వరద- రూ. 26,350 కోట్లతో మూడు ప్రాజెక్టులకు క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌విధానంలో భూమిపూజ సీఎం వైయస్.జగన్ చేశారు.రెండు పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టు ( పీఎస్పీ)ల ఏర్పాటుకు ఏపీ జెన్‌కో, ఎన్‌హెచ్‌పీసీ మధ్య ఒప్పందం. సీఎం వైయస్.జగన్ సమక్షంలో ఏపీ జెన్‌కో, ఎన్‌హెచ్‌పీసీ సంస్థల ప్రతినిధుల సంతకాలు చేశారు. గ్రీన్ హైడ్రోజన్‌రంగంలో పెట్టుబడులకు అవకాశాలపై శ్వేతపత్రం విడుదల చేశారు.విద్యుత్, అటవీపర్యావరణ, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ఉపముఖ్యమంత్రి(దేవాదాయశాఖ) కొట్టుసత్యనారాయణ, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, ఏపీ జెన్‌కో ఎండీ కెవిఎన్ చక్రధరబాబు, ఎన్ఆర్ఈడీసీఏపి వీసీ ఎండ్ ఎండీ ఎస్ రమణారెడ్డి, బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్, డిప్యూటీ హెడ్ మిషన్, యూకె గవర్నమెంట్ వరుణ్ మాలి, యూకె గవర్నమెంట్ సీనియర్ అడ్వైజర్ నిషాంత్ కుమార్ సింగ్, ఎన్‌హెచ్‌పీసీ ఫైనాన్స్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ గోయల్, గ్రీన్‌కో వైస్ ప్రెసిడెంట్ ఎన్ శేషగిరిరావు, ఏఎం గ్రీన్ ఎనర్జీ బిజినెస్ హెడ్ సమీర్ మాథుర్, ఎకోరన్ గ్రీన్ ఎనర్జీ సీఎండీ వై లక్ష్మి ప్రసాద్, ఆయా కంపెనీల ఇతర ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయం

ఆలూరు (దేవనకొండ), ఆగస్టు 23, మనం న్యూస్: ప్రజా సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్రకార్మిక ఉపాధి శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం మండలంలోని తెర్నేకల్ గ్రామంలో గడపగడపకు మన వైసీపీ ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైసిపి కార్యదర్శి, శ్రీశైలం నియోజకవర్గం అబ్బర్వర్ సురేంద్ర రెడ్డితో కలిసి హాజరయ్యారు. ముందుగా 80 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయం-1,2 భవనాలను ప్రారంభించారు. పొట్లపాడు గ్రామ రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నాలుగేళ్ల పాలనలో తెర్నేకల్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో రూ 24 కోట్లతో అభివద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. తెల్ల వంక వాగు డ్రైనేజీ నిర్మాణానికి రూ. 30 లక్షలు, గ్రామంలో త్రాగునీటి సమస్య నివారణకు 15 లక్షలు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యం అయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో సంక్షేమంతో పాటు గ్రామాల అభివద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టి పాలన ముందుకు తీసుకెళుతున్నట్లు పేర్కొన్నారు. నాడు- నేడు పనుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తగ్గట్టుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిట పాలన అందించడం జరిగిందని గ్రామ సచివాలయ అధికారులు సేవా భావంతో పనిచేసి ప్రజల సమస్యలను తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో



డిఎస్పి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో గౌరీదేవి, తాసిల్దార్ వెంకటేష్ నాయక్, వ్యవసాయ అధికారి సురేష్ బాబు, ఎంఈఓ తిమ్మారెడ్డి రాష్ట్ర మంత్రి గుమ్మనూరు సోదరులు నారాయణస్వామి, శ్రీనివాసులు, మండల ఎంపీపీ లక్ష్మీదేవి, ఆమె భర్త లుముంబా, జడ్పిటిసి కిట్టు, వైసీపీ మండల కన్వీనర్ మల్లికార్జున, గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్, పొట్లపాడు సర్పంచ్ సోమశేఖర్ రెడ్డి, ఎంపిటిసి నామాల శ్రీనివాసులు, ఉప సర్పంచ్ భర్త బెల్ ఈరన్న, వైసిపి నాయకులు దివాకర్ నాయుడు, మోహన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, హంపి రెడ్డి,నారాయణరెడ్డి, రాఘవేంద్ర, చాప వీరన్న, రామచంద్ర, పులి నరేష్, నాగన్న, ఏసేపు పాల్గొన్నారు.

# చంద్రబాబును రాష్ట్రం నుండి తరిమికొట్టాలి

- జగనన్నను ముఖ్యమంత్రిగా మళ్లీ గెలిపించుకోవాలి
- బడుగు బలహీనవర్గాలకు జగనన్నతోనే న్యాయం
- చంద్రబాబు హామీలను ప్రజలెవ్వరూ నమ్మరు
- బడుగు బలహీనవర్గాల రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్ర బోస్

కర్నూలు, ఆగస్టు 23, మనం న్యూస్: వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును రాష్ట్రం నుండి తరిమికొట్టాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ పిలుపునిచ్చారు.ఈ మేరకు బుధవారం నాడు ఎమ్మిగనూరులోని మాచాని సోమప్ప హాలు నందు బడుగు బలహీన వర్గాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సామాజిక న్యాయం జగనన్న తోనే సాధ్యం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సుభాష్ చంద్ర బోస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల రాజకీయ, సామాజిక ,ఆర్థిక భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో బి.సి.ఎస్.సి.ఎస్.టి.మైనారిటీలంతా ఐక్యమై వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారిని మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించు కుందామని పిలు పునిచ్చారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి తోనే బడుగు వర్గాలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని అన్నారు. ఏదోఒక విధంగా ప్రజలను మభ్యపెట్టి ఓట్లు పొందాలన్న ఉద్దేశ్యంతో ఎన్నెన్నో ఉచిత హామీలు ప్రకటిస్తున్న చంద్రబాబు నాయుడు హామీలను ప్రజలెవ్వరూ నమ్మరని సుభాష్ అన్నారు.గతంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు ఎంతవరకు హామీలను నెరవేర్చాడో ప్రజలందరికీ తెలుసునని బోస్ అన్నారు .ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నికల హామీలన్నింటినీ నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని కొనియాడారువచ్చేఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలు గెలవడమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తామని సుభాష్ అన్నారు.2024 ఎన్నికల్లో కుప్పంలో కూడా చంద్రబాబును ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలనుండి వందలాది మంది బి.సి,ఎస్. సి,ఎస్.టి,మైనారిటీ నాయకులు పాల్గొన్నారు. అలాగే బెల్లం మహేశ్వర రెడ్డి వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైఎస్ఆర్సీపీ సిహెచ్ మద్దయ్య, వైస్సార్సీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి దేవపూజ ధనుంజయ్య ఆచారి ,బత్తుల లక్ష్మికాంతయ్య,రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పోరేషన్ చైర్మన్ వై రుద్రగౌడ్ ,గోనెగండ్ల మురళి నాయుడు,ఎల్. వేంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుట్టా రంగయ్య, కౌన్సిలర్లు శివ, అంపమ్మ,రామ్ బీమ్ నాయుడు, ధస్తగిరి నాయుడు, వేంకన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విఓఏలకు అవగాహన సదస్సు

- అవగహన సదస్సులో మాట్లాడుతున్న
- ఏపియం ముక్కన్న



గోనెగండ్ల, ఆగస్టు 23. (మనం న్యూస్): మండల కేంద్రమైన గోనెగండ్లలో బుధవారం స్థానిక వైకేపీ కార్యాలయం నందు విఓఏలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ఏపిఎం ముక్కన్న,ఎల్ సి మధు,లు మాట్లాడుతూ ఫైనాన్షియల్ పాలసీ, ఆర్థిక నిర్వహణ, అకౌంటింగ్ విధానం, అంతర్గత నియంత్రణ మరియు, ఆడిట్, గ్రామ,మండల సమాఖ్య, అందించే ఆర్థిక సేవలు విధానం,విఓఎంఎస్ అందించే సేవలు, పొదుపుపై విధానం, భీమా మరియు ఫైనాన్షియల్ పాలసీ, ఇంకా ఇతర విషయాల పై విఓఏ లకు ఎలా చేయాలో అవగాహన సదస్సులో వివరించారు.ఈ కార్యక్రమంలో సిసిలు లలితా రాణి,వీరకష్ణుడు,వెంకన్న, అకౌంటెంట్ రంగశ్రీ, పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్ పాఠశాలల రగ్బీ పోటీలు ప్రారంభం

- జాతీయ క్రీడా దినోత్సవ సంబరాలు




కర్నూలు స్పోర్ట్స్, ఆగస్ట్ 23, (మనం న్యూస్): స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో ఘనంగా అంతర్ పాఠశాలల రగ్బీ పోటీలు ప్రారంభమయ్యాయి. బుధవారం కె. వి సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కెవి సుబ్బా రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పేద వారి చెంతన్నే ప్రతిభ ఉంటుందని ఆయన తెలిపారు. ప్రపంచంలో ముఖ్యమంత్రి ప్రధానమంత్రి ఎవరో చెప్పలేరని అయితే క్రీడాకారుల పేరు ఎవరో టక్కున చెప్పగలిగేటువంటి బహత్తర శక్తి ఒక్క క్రీడారంగంలోనే ఉంటుందన్నారు. జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఇటువంటి పోటీలను నిర్వహించి ప్రోత్సహించడం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆర్గనైజర్ లను ఆయన అభినందించారు. రగ్బీ పోటీల్లో 450 మంది బాలబాలికలు పాల్గొనడం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిందన్నారు. క్రీడాకారులకు తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఆయన అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి క్రీడారంగాన్ని మరింత ప్రోత్సహించవలసిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు క్రీడా సంఘ ప్రతినిధులు గంగాధర్ దాసరి సుధీర్, చిట్టిబాబు, విజయకుమార్, శ్రీనివాసులు, సిపి వెంకటేశ్వర్లు తో పాటు కేజీబీవీ ఏపీ మోడల్ ప్రభుత్వ పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రుడి ఆరాధనకు ప్రముఖులకు ఆహ్వానం



మంత్రాలయం, ఆగస్టు 23, (మనం న్యూస్): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో ఆగస్టు 29 నుంచి 4వరకు జరుగు శ్రీ రాఘవేంద్ర స్వామి 352ఆరాధన మెత్సవాలు సందర్భంగా, శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీసు భుదేంద్రతీర్థుల ఆదేశాల మేరకు, బుధ వారం, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణులకు, సినీ నటుడు, రచయిత పోసాని మురళీ కష్ణ శ్రీ మఠం లకుసహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ఆరాధన మె త్సవాల ఆహ్వాన పత్రికను అందించారు. కుటుంబ సమేతంగా శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన మెత్సవాలకు విచ్చేసి, శ్రీ రాఘవేంద్ర స్వామి కపా కటాక్షం, ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

## అగ్రిగోల్డ్ మోసానికి మరో ఏజెంట్ బలి



కర్నూలు ఆగస్టు 23 మనం న్యూస్: అవుకు మండలం రామాపురం గ్రామానికి చెందిన మహేష్ అను ఏజెంట్ కస్టమర్ల ద్వారా కంపెనీకి 50 లక్షల రూపాయలు డిపాజిట్ల ద్వారా కంపెనీకి చెల్లించడం జరిగింది. అగ్రిగోల్డ్ కంపెనీ మోసానికి గురై ఊరిలోకస్టమర్ల ఒత్తిడి తట్టుకోలేక బ్రతకడం కొరకు హైదరాబాద్ వెళ్లి అక్కడ జొమాటో కంపెనీ యందు పనిచేస్తూ ఈరోజు డెలివరీ చేయడానికి వెళ్తున్నప్పుడు ఆక్సిడెంట్ కు గురై అక్కడికక్కడే మతి చెందారు. వీరికి, వీరి కుటుంబానికి అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కర్నూలు జిల్లా తరపున సంతాపం తెలియజేస్తున్నాము.

## హాల్వీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు రూ. 45 వేల విరాళం



మంత్రాలయం, ఆగస్టు 23, (మనం న్యూస్): మంత్రాలయం నియోజకవర్గం, కౌతాళం మండలం, హాల్వీ గ్రామంలో, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు బుధవారం మంత్రాలయం మండలం, మాధవరం గ్రామానికి చెందిన, కేడీసీసీ మాజీ చైర్మన్ మాధవరం రామిరెడ్డి తనయులు, రాఘవేంద్ర రెడ్డి, ఆయన సోదరులు రఘునాథ్ రెడ్డి, రామకష్ణారెడ్డిలు రూ. 45 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో హుసేని, దేవపుత్ర, రాజు వెంకటప్ప, ఆనంద్, లూథర్, ఆదిబస్వ, వులిగేష్, కుప్పయ్య, సిరోమణి, వీరయ్య లు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

# విద్యా సంస్థలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించండి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టరు జవహర్ రెడ్డి






కర్నూలు, ఆగస్టు, 23. మనం న్యూస్: ఉన్నత స్థాయి విద్యా సంస్థలకు అవసరమైన మౌలిక సదుపాయాలు త్వరితగతిన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లాల జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టరు జవహర్ రెడ్డి ఆదేశించారు. బుధవారం విజయవాడ నుంచి ఉన్నత స్థాయి విద్యా సంస్థలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత జిల్లాల జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టరు జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వివిధ జిల్లాలో ఉన్న ఉన్నత విద్యా సంస్థలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రత్యేక దష్టి సారించి వారికి అవసరమైన భూకేటాయింపులు, కాంపౌండ్ వాల్స్, హై టెన్షన్ వైర్ల షిఫ్టింగ్, తదితర అనుమతులు త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా కలెక్టర్లను ఆదేశిస్తూ ప్రతి నెల చివరి సోమవారం నాడు మౌలిక సదుపాయాలు, తదితర అంశాలపై సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ డా.జి. సజన మాట్లాడుతూ కర్నూలులోని జగన్నాథగట్టు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఐఐఐటిడిఎంకు సంబంధించి 4.93 కి.మీ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని, సంబంధిత పనులు డిసెంబరు 31వ తేది నాటికి పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలిపారు. ఈ.హెచ్.టి విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ ,ఇతర మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి జిల్లా కలెక్టర్ వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఐఐఐటిడిఎం రిజిస్టర్ గురుమూర్తి, విద్యుత్ శాఖ ఎస్ఈ ఉమాపతి, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్రహ్మణ్యం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డిపిఓ నాగరాజు నాయుడు, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ రామలింగేశ్వర్, కర్నూల్ రూరల్ తహశీల్దార్ శివరాముడు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ బస్సుయాత్రను జయప్రదం చేయండి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య




కర్నూలు, ఆగస్టు 23. మనం న్యూస్: రాష్ట్రాన్ని కాపాడుకుందాం, దేశాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1,2 తేదీల్లో కర్నూలు జిల్లాలో జరుగుతున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య పిలుపునిచ్చారు. బుధవారం సీపీఐ కర్నూలు జిల్లా కార్యాలయంలో బస్సు యాత్ర గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. దేశంలో ఉన్న దళితులు, మైనార్టీ వర్గాలకు చెందిన ప్రజలపై ప్రత్యక్ష దాడులు చేస్తుందని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి దేశంలో ఉన్న సంపదను బడా కార్పొరేట్ లైన అంబానీ, ఆదానీలకు దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.ప్రభుత్వానికి భారీగా ఆదాయాన్నిఇచ్చే ప్రభుత్వ రంగ సంస్థలు బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, బ్యాంక్‌లు, రైల్వే, విమానాశ్రయాలు, పోర్టులు ప్రైవేట్ పరం చేసి సంపదను కొల్లకొడుతున్నారని అన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినా, విమర్శించిన మేధావులు, మీడియా, ప్రజలపై దేశద్రోహం, ఉపా కేసులు బనాయించి ప్రశ్నించే హక్కులను కాలరాస్తోన్నాడని అన్నారు. అంతేకాకుండా దేశంలో కుల,మతాలను రెచ్చగొడుతూ, మత కలహాలను సష్టించి, గొడవలను రాజేస్తున్నాడని అన్నారు.మణిపూర్‌లో గొడవలు జరుగుతున్న కనీసం కనెత్తి కూడా చూడడం లేదని అన్నారు.గత మూడు నెలలుగా అనేక అరాచకాలు,అఘాయిత్యాలు జరుగుతున్న కూడా పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు.కావున కేంద్రంలో నరేంద్ర మోడీని,రాష్ట్ర జగన్ మోహన్ రెడ్డి ని గద్దె దించేందుకు సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సుయాత్ర నిర్వహిస్తున్నామని, ఈ యాత్రలో ప్రజలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

**జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి**
**: సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం రాజన్న రాజ్యాన్ని తీసుకొస్తాం. రైతుల అభ్యున్నతే మా ప్రభుత్వ ధ్యేయమని అనేక గొప్పలు చెప్పుకోడానికే పరిమితమయ్యారు కానీ, వాటిని ఆచరించడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. జిల్లాలో వేదావతి గుండ్రేవుల, గురు రాఘవేంద్ర ప్రాజెక్టులు పెండింగ్లో ఉన్నాయని వాటిని అధికారంలోకి వచ్చిన తక్షణమే పూర్తి చేస్తామని అనేక ప్రగాల్భాలు పలికి, చివరికి చేతులెత్తేశారని అన్నారు. కావున జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల సాధన కోసం సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు యాత్ర సెప్టెంబర్ 1,2 తేదీల్లో కర్నూలు జిల్లాలోకి ప్రవేశిస్తుందని,1 తేదీ కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించి, 2 వ తేదీ మధ్యాహ్నం ఆలూరులో వేదవతి గోష పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం 4 గంటలకు పత్తికొండలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని కావున కర్నూలు నగరం,ఆలూరు,పత్తికొండలో జరిగే బహిరంగ సభలో వేలాదిమంది ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ గోడ పత్రికలను విడుదల చేసిన వారిలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.ఎన్.రసూల్,ఎస్. మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథం, శ్రీరాములు గౌడ్, కారుమంచి, నగర కార్యదర్శి పి. రామకష్ణారెడ్డి, సహాయ కార్యదర్శులు మహేష్,శ్రీనివాసరావు, నాయకులు గిడ్డమ్మ, శ్రీనివాసులు, సోమన్న, నల్లన్న అన్వర్,బీసన్న పాల్గొన్నారు.

## అభివృద్ధికి సహకరిస్తా.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : సిపిఎం నేతలకు జిల్లా కలెక్టర్ హామీ



కర్నూలు, ఆగస్టు 23. మనం న్యూస్: కర్నూలు జిల్లా సమగ్ర అభివద్ధి కోసం అన్ని విధాల కషి చేస్తానని జిల్లాలో సమస్యలు పరిష్కారిస్తానని కర్నూలు జిల్లా కలెక్టర్ జి సజన సిపిఎం నేతలకు హామీ ఇచ్చారు. జూలై మాసంలో సిపిఎం జిల్లా కమిటీగా జిల్లా సమగ్ర అభివద్ధి కోసం గ్రామీణ ప్రాంతాలు సర్వే చేసి స్థానికంగా ఉండే సమస్యల పరిష్కరించాలని సచివాలయం దగ్గర వినతులు, ఆందోళన నిర్వహించి తర్వాత మండల అభివద్ధి కోసం జీపు జాతాలు నిర్వహించి, చివరిగా ఆదోని నుండి కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు రోజు 500 మందితో ఏడు రోజులపాటు పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బందం దష్టికి జిల్లాలో అనేక సమస్యలు వచ్చాయి వాటి సమస్యలు పరిష్కారం చేయాలని ఏడో తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నాలుగు వేల మందితో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి వి. రాఘవులు హాజరయ్యారు ఆరోజు డిఆర్ఓ గారు వచ్చి వినతిపత్రం స్వీకరించి సిపిఎం పార్టీ బందాన్ని కలెక్టర్ గారితో ప్రత్యేకంగా మాట్లాడిస్తానని హామీ ఇచ్చాడు అందులో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ ను సిపిఎం ప్రతినిధి బందం పార్టీ జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి నిర్మల, బి రామాంజనేయులు, పిఎస్ రాధాకష్ణ, కె.వి నారాయణ, జిల్లా కమిటీ సభ్యులు సి శేఖర్ లతో కలిసి జిల్లా కలెక్టర్‌తో చర్చించి జిల్లా సమస్యలు కలెక్టర్ దష్టికి తీసుకెళ్లడం జరిగింది. వాటిలో ప్రధానంగా సాగునీటి ప్రాజెక్టులైన వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ పనులు నగర డోన రిజర్వాయర్ నిర్మాణం పనులు మధ్యలో ఆగిపోయాయి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు కేటాయించి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా కషి చేయాలని, జిల్లాలో దెబ్బతిన్న రోడ్లు ఇప్పటికి చాలా గ్రామాలకు రోడ్డు మార్గాలు లేనటువంటి గ్రామాలకు వెంటనే రోడ్లు ఏర్పాటు చేయాలని, చాలా గ్రామాల్లో స్మశాన వాటికలు లేవు స్మశానవాటికలు కేటాయించాలని, మండల కేంద్రాల్లో ఉండేటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆసుపత్రులుగా అభివద్ధి చేయాలని, జిల్లాలో ఎక్కువగా వలసలు ఉన్నందున 200 రోజులు పని దినాలు కల్పించి 600 వేతనం ఇచ్చేలాగా కషి చేయాలని, ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, పత్తికొండ ప్రాంతంలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని, ఓర్వకల్లులో ఉన్నటువంటి పారిశ్రామిక హక్కును అభివద్ధి చేయాలని, నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కషి చేయాలని, కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మందుల కొరత ఉంది, టెస్టుల పరికరాలు పనిచేయడం లేదు వాటిని మరమ్మతులు చేయించాలని, ఈ సంవత్సరం వర్షాభావం తక్కువగా ఉన్నందువల్ల వలసలు ఎక్కువ అయ్యే ప్రమాదం ఉంది వాటిని అరికట్టాలని, తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా గ్రామాలకు పట్టణాలకు త్రాగునీరు అందించాలని, స్థానికంగా ఉండే గ్రామ సమస్యల పరిష్కారం కోసం కషి చేయాలని వారు కలెక్టర్ కి విన్నవించారు. జిల్లా కలెక్టర్ వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న పనులను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి త్వరగా పూర్తయ్యేలాగా కషి చేస్తానని, జిల్లాలో మా పరిధిలో ఉండే సమస్యల పరిష్కారం కోసం ఆయా శాఖలకు తెలియజేసి సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తానని కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది.

## ప్రజా సమస్యలపై వార్డు పర్యటనలు



కర్నూలు, ఆగస్టు 23. మనం న్యూస్: కర్నూల్ పాతబస్తీ ప్రాంతంలోని 9, 10 వార్డులలో సమస్యలపై పాదయాత్ర నిర్వహించగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి ఎం రాజశేఖర్, కార్యదర్శి వర్గ సభ్యులు అబ్దుల్ దేశాయ్ నగరకమిటి సభ్యురాలు జయమ్మ తెలియజేశారు. బుధవారం ఉదయం 9,10 వార్డులలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పరదేశి టెల్ నుండి మండి బజార్ పెరుగు సందు వరకు రోడ్డును తవ్వేసి తిరిగి పునర్ నిర్మించకుండా వదిలివేయడం జరిగింది. 25 రోజుల నుంచి ప్రజల రాకపోకల యందు తీవ్రమైన సంతప్తికి గురి అవుతున్నారని నిత్యం రద్దీగా ఉండే మండి బజారు పెరుగు వీధి ప్రాంతం ద్విచక్ర వాహనదారులకు కొరకరాని కొయ్యగా మారిందని ఎందుకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని తెలియజేశారు. తొమ్మిదో వార్డు ఖలీల్ వాడాలో కూడా రోడ్లను తవ్వేసి వదిలివేయడం జరిగిందని ఆ ప్రాంతంలోని మురికి కాలువలు షెల్టు తీసి వదిలేశారని ప్రజలు సిపిఎం పార్టీ బందానికి తెలియజేశారు. కార్పొరేషన్ అధికారులు చెత్త పన్ను ముక్కు పిండి వసూలు చేస్తున్నారే తప్ప మురికి కాలువలు శుభ్రపరచడంలో గాని తీసిన షీల్డ్ తొలగించడంలో గాని శ్రద్ధ చూపడంలేదని రేషన్ అధికారులు వార్డు కార్పొరేటర్ యొక్క చేతగానితనానికి నిదర్శనం అని విమర్శించారు. మండి బజార్ రాఘవేంద్ర ఫ్లోర్ మిల్ దగ్గర రెండు రోజుల నుంచి చెత్త తొలగించడం లేదని దానివల్ల దుర్గంభరితమైన వాసనను భరించలేక పాదచారులు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితులు దాపురించాయని కార్పొరేటర్ ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. 9,10 వార్డులలో అనేక ప్రాంతాలలో మంచినీటి సరఫరా సరిగా లేదని, మహిళల సామూహిక మరుగుదొడ్లు శుభ్రపరచకుండా, స్కావెంజర్స్‌ని నియమించకపోవడం వల్ల దుర్గంధం వెదజల్లుతూ ఉండడంతోమహిళలు నానా యాతనలు పడుతున్నారని కనుక స్కావెంజర్స్ ని నియమించి నీటి సరఫరా ఏర్పాటు చేసి మహిళల యొక్క సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కర్నూల్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అవసరంలేని చోట మురికి కాలువలు బాగా ఉన్నచోట వాటిని ధ్వంసం చేసి నిర్మాణం చేస్తున్నారని, 9 10 వార్డులలో ధ్వంసం చేసిన రోడ్లను పునర్నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని సిపిఎం పార్టీ బందం డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు చాకలి రవికుమార్, గోరే బాయ్, ముసాఅహమద్, వలి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతం



డోన్, ఆగస్టు 23, (మనం న్యూస్): చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతం కావాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాతపేట డోన్‌నందు ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ అధ్యక్షతన, ఉపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, శివప్రసాద్, అనంత శ్రీనివాసులు, లక్ష్మీ ప్రభావతి, శ్రీనివాసులు, ప్రసాద్ రావు, హుస్సేన్ భాను, ఇస్రో, అక్షరాల రూపంలో విద్యార్థుల ప్రదర్శన నిర్వహించారు. భారత జాతీయ జెండాను పట్టుకొని ఉపాధ్యాయులు భారత్ మాతాకీ జై అంటూ రెత్తించారు. విద్యార్థులకు లైవ్ ప్రోగ్రాం చూపించి చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతం కావాలని కోరుతూ, జయె ఇస్రో (ఇస్రో) అని పాఠశాల ప్రతిధ్వనించేలా పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, శివప్రసాద్, వెంకటరమణ, లక్ష్మయ్య, రవిశేఖర్, వెంకట లక్ష్మి,బాబు, రాధ, అల్లిపిర , రఘునాథ్, ఎస్తేరమ్మ, లక్ష్మీకాంతరెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, విజయ కుమార్, సుభాన్, శ్రీనివాసులు, జయ సుబ్బరాయుడు, శివన్న, సురేష్, ఆదినారాయణ, లీలావతమ్మ సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, ముని రాజు, ప్రసాదరావు, మహేష్, అల్లిపిర, తదితరులు పాల్గొన్నారు.

## జయె చందమామను చేరుకున్న భారతీయులు



మహానంది, ఆగస్టు 23. మనం న్యూస్: ఎన్నోఏళ్ల కళ. చందమామ రావే. జాబిల్లి రావే. చిన్నప్పుడు అమ్మ చెప్పిన కథ. నేడు చంద మామ వద్దకే చేరుకుని ప్రపంచ దేశాలకు భారత దేశం గొప్పతనాన్ని గర్వించేలా చేశారు మన శాస్త్రవేతలు. తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో చంద్రయాన్ జయించారు. 140 కోట్ల భారతీయుల ఆశను నెరవేర్చారు. చంద్రునిపై అడుగు పెట్టగానే భారతీయుల ఆనందానికి అవధులు లేవు.మహానంది దేవస్థానంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతారాం భట్, హనుమంత శర్మ, రాజు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో యువకులు ఆనందంలో జయె చంద్ర యాన్ అంటూ మునిగిపోయారు.

## ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ



వెల్దుర్తి, ఆగష్టు 23. (మనం న్యూస్): వెల్దుర్తి మండల పరిదిలోని గోవర్ధనగిరి గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం బుధువారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ప్రధాన శాస్త్రవేత్త పి.సుజాత మాట్లాడుతూ రైతులు విచక్షణ రహితంగా ఎరువులు, పురుగుమందులు వాడకుండా సిఫారాసు మేరకు వాడి ఖర్చులను తగ్గించుకోవాలని రైతులను కోరారు.అదే విధంగా వివిధ పంటలపై ఎరువుల యాజమాన్యం సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహనకల్పించారు.రైతులు పాత రకాలకు స్వస్తిపతికి అధిక దిగుబడి నిచ్చే కొత్త రకాలను ఎన్నుకోవాలని కోరారు. అనంతరం ప్రత్తి పంటను పరిశీలించిన అధికారులు...రైతులు గులాబీ రంగు పట్ల అప్రమత్తంగాఉండాలితెలిపారు.ఎకరానికి నాలుగు చొప్పున లింగాకర్షణ బుట్టలు అమర్చి పురుగు ఉధతిని తెలుసుకొని తద్వారాసస్యరక్షణ చర్యలు చేపట్టాలిఅన్నారు.ప్రత్తిలో రసం పీల్చే, పచ్చదోమ, పెనుబంక నివారణకు ఆసిటామిప్రిడ్ మందును వేపనూనెతో లేదా ప్రొఫెనోఫాస్ మందును వేపనూనె తో పిచికారి చేయాలిఅని పేర్కొన్నారు.ప్రతి పంటలో గులాబీ రంగు పురుగు ఆశించకుండా ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు తెలియజేశారు.అన్ని రైతు భరోసా కేంద్రాలలో సర్టిఫైడ్ ఎరువులు అందుబాటులో ఉన్నాయి, కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోజిల్లా శిక్షణ కేంద్రంవెంకటేశ్వర్లు. ఏడిఏ, వ్యవసాయ అధికారిజిల్లా (శిక్షణ కేంద్రం)శశిధర్ రెడ్డి,మండల వ్యవసాయఅధికారి ఆర్ అక్బర్ బాషా, ఆత్మ,ఆర్. చక్రవర్తి నాయక్,రైతు భరోసా సిబ్బంది, లింగన్న, స్వరూప,శ్రీకాంత్, మధు వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు

# మా ఆందోళనంతా పాండ్య ఫామ్‌పైనే..

## కేఎల్ కోసం వెంకటేశ్ ప్రసాద్ ప్రత్యేక ప్రార్థనలు!



ఆసియా కప్ కోసం ప్రకటించిన భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మకు డిప్యూటీగా హార్దిక్ పాండ్యను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. విండీస్తో ఐదు టీ20ల సిరీస్లో అతడి కెప్టెన్సీపై తీవ్ర విమర్శలు వచ్చినా బీసీసీఐ మద్దతుగా నిలిచింది. బౌలింగ్లో కాస్త ఫర్వాలేద నిపించాడు. బ్యాటింగ్లో మాత్రం మునుపటి ఫామ్ను కొనసాగించకలేక పోయాడు. మినీ, మెగా టోర్నీల్లో పాండ్య కీలకమవుతాడని అభిమానులు భావిస్తున్నారు. ఈ క్రమంలో భారత మాజీ ఆటగాడు మదన్ లాల్ మాత్రం హార్దిక్ ఫామ్ ఆందోళనకు గురి చేసేలా ఉందని వ్యాఖ్యానించాడు. ''హార్దిక్ పాండ్య తప్పకుండా తర్వాతి కెప్టెన్ అవతాడనంలో అనుమానం లేదు. ఇప్పటికే అతడు టీ20ల్లో జట్టును నడిపిస్తున్నాడు. అయితే.. కెప్టెన్సీ విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ, అతడి ఫామ్ ఆందోళనకరంగా ఉంది. అద్భుతమైన ఆటగాడు. అయితే, గతంలో ఆసీస్పై చేసిన 92 పరుగుల ఇన్నింగ్స్ మళ్లీ చూడలేకపోయాం. అలాంటి ఫామ్లోకి హార్దిక్ పాండ్య రావాలి. ఆసియా కప్, వరల్ కప్లో బౌలింగ్లోనూ కీలక పాత్ర పోషిస్తాడు. అతడు బౌలింగ్ చేసిన తీరుపట్ల సంతోషంగా ఉంది. ఆరో బౌలర్గా పాండ్య అక్కరకొస్తాడు. బీసీసీఐ కూడా అతడికి ఇలాంటి కీలకమైన బాధ్యతలు అప్పగించింది'' అని తెలిపాడు. కొంతకాలం కిందట భారత ఆటగాడు కేఎల్ రాహుల్ను జట్టులోకి తీసుకోవడంపై తీవ్ర విమర్శలు గుప్పించిన మాజీ పేసర్ వెంకటేశ్ ప్రసాద్.. తాజాగా ఆసియా కప్ కోసం ఎంపికైన రాహుల్ కోసం ప్రత్యేకంగా ప్రార్థించాడట. సినీ నటుడు సునీల్ శెట్టితో కలిసి న్యూ జెర్సీలోని స్వామి నారాయణ ఆలయానికి వెంకటేశ్ ప్రసాద్ వెళ్లాడు. దీనిపై ట్విటర్ వేదికగా ప్రత్యేకంగా పోస్టు పెట్టాడు.

''న్యూజెర్సీలోని స్వామి నారాయణ్ ఆలయాన్ని అన్న (సునీల్ శెట్టి)తో కలిసి సందర్శించా. భారతీయులంతా బాగుండాలని.. వరల్ కప్లో టీమ్ఇండియా అత్యుత్తమ ప్రదర్శన చేయాలని ప్రార్థించాం. అలాగే కేఎల్ రాహుల్ కూడా మెగా టోర్నీల్లో రాణించాలని ప్రార్థనలు చేశా. నా లాంటి విమర్శకుల నోళ్లు మూయించేలా ఆడాలి. అందరూ సంతోషంగా ఉండండి'' అంటూ వెంకటేశ్ ప్రసాద్ ట్వీట్ చేశాడు.

# ఐసీసీ ర్యాంకులు..
# నాలుగో స్థానంలోకి శుభ్‌మన్ గిల్



టీమ్ఇండియా యువ ఆటగాడు శుభ్మన్ గిల్కు ఆసియా కప్ ముందు ఉత్సాహాన్ని నింపే కబురును ఐసీసీ అందించింది. వన్డే ర్యాంకింగ్స్లో నాలుగో స్థానానికి చేరుకున్నాడు. తాజాగా విడుదల చేసిన ఐసీసీ ర్యాంకింగ్స్లో రెండు స్థానాలు మెరుగుపర్చుకుని శుభ్మన్ గిల్ 743 పాయింట్లతో నాలుగో ర్యాంక్ సాధించాడు. ఈ జాబితాలో అగ్రస్థానంలో పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్ (880) ఉన్నారు. అదే విధంగా టీ20 ర్యాంకింగ్స్లో బుమ్రా ఏడు స్థానాలను మెరుగుపర్చుకుని 84వ ర్యాంకులోకి.. రవి బిష్ణోయ్ 17 స్థానాలు ఎగబాకి 65వ స్థానానికి చేరాడు. ఐర్లాండ్తో రెండో టీ20 మ్యాచ్లో అర్ధశతకం సాధించిన రుతురాజ్ గైక్వాడ్ ఏకంగా 143 స్థానాలు దూసుకొచ్చి 87వ ర్యాంక్ను అందుకోవడం గమనార్హం. ఐర్లాండ్తో టీ20 సిరీస్ ఆడకపోయినా.. టీ20 ర్యాంకింగ్స్లో మాత్రం సూర్యకుమార్ (889 పాయింట్లు) అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. బౌలింగ్ జాబితా ప్రకారం.. టెస్టుల్లో టీమ్ఇండియా సీనియర్ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ (879 పాయింట్లు) అగ్రస్థానంలో ఉన్నాడు. టాప్ ఆల్రౌండర్ రవీంద్ర జడేజా (782 పాయింట్లు) రెండు స్థానాలను మెరుగుపర్చుకుని మూడో ర్యాంక్కు చేరాడు. దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడ (825) రెండో ర్యాంక్లో కొనసాగుతున్నాడు. వన్డేల్లో భారత్ తరఫున మహమ్మద్ సిరాజ్ (670) ఐదో ర్యాంక్, కుల్దీప్ యాదవ్ (622) పదో స్థానంలో ఉన్నారు. టీ20 బౌలింగ్ జాబితాలో మాత్రం ఒక్క టీమ్ఇండియా బౌలర్ కూడా టాప్-10లో స్థానం సంపాదించలేకపోవడం గమనార్హం.

## ప్రజ్ఞానంద తగ్గేదేలే..

# డ్రాగా ముగిసిన రెండో గేమ్!

బకూ : ప్రపంచకప్ చెస్ టోర్నీ ఓపెన్ విభాగం టైటిల్ కోసం భారత యువ గ్రాండ్మాస్టర్ ప్రజ్ఞానంద, వరల్ నంబర్వన్ మాగ్నస్ కార్ల్సన్(నార్వే) మధ్య జరిగిన రెండో గేమ్ 'డ్రా'గా ముగిసింది. తమిళనాడుకు చెందిన 18 ఏళ్ల ప్రజ్ఞానంద ఈ గేమ్లో నల్ల పావులతో ఆడాడు. 30 ఎత్తుల తర్వాత ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో ఇద్దరూ డ్రాకు అంగీకరించారు. గంటలోపే ముగిసిన ఈ పోరు ఆరంభంలో ప్రజ్ఞానంద ఆధిక్యంలో నిలిచాడు. కానీ కార్ల్సన్ పై ఎత్తులు వేయడంతో ప్రజ్ఞానంద ఆ జోరును కొనసాగించలేక పోయాడు. గురువారం జరిగే టైబ్రేక్ గేమ్ల ద్వారా విజేతను నిర్ణయించనున్నారు. మంగళవారం జరిగిన తొలి గేమ్ 35 ఎత్తుల తర్వాత డ్రాగా ముగిసింది. ఇక సెమీస్లో ప్రజ్ఞానంద 3.5-2.5 తేడాతో అమెరికా గ్రాండ్మాస్టర్ కరువానాను మట్టికరిపించి ఫైనల్ చేరిన విషయం తెలిసిందే. దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ప్రపంచకప్ ఫైనల్లో అడుగుపెట్టిన రెండో భారత ఆటగాడిగా ప్రజ్ఞానంద నిలిచాడు.

హోరాహోరీగా సాగిన సెమీస్లో మొదటి నుంచి అగ్రశ్రేణి ఆటగాడైన అమెరికా గ్రాండ్మాస్టర్ కరువానాకు గట్టి పోటీనిచ్చిన 18 ఏళ్ల ప్రజ్ఞానంద.. టైబ్రేక్లోనూ పట్టు వదల కుండా పోరాడాడు. మొదట తొలి రెండు క్లాసికల్ గేమ్లు డ్రా కావడంతో పోరు టైబ్రేక్కు మళ్లిన సంగతి తెలిసిందే. సోమవారం టైబ్రేక్లో భాగంగా జరిగిన తొలి రెండు ర్యాపిడ్ గేమ్లో కూడా డ్రా అయ్యాయి. తొలి గేమ్లో నల్లపావులతో ఆడిన చెన్నై కుర్రాడు ప్రజ్ఞానంద 71 ఎత్తుల్లో డ్రా చేసుకున్నాడు. ఆ తర్వాత గేమ్లో తెల్లపావులతో ఆడి 53 ఎత్తుల్లో ప్రత్యర్థిని నిలువరించాడు. దీంతో ర్యాపిడ్లో రెండో రౌండ్కు తెరలేచింది. తొలి గేమ్లో తెల్లపావులతో ప్రజ్ఞానంద ఆధిపత్యం చలాయించాడు. కరువానా నుంచి గట్టి సవాలును దాటుకుని 63 ఎత్తుల్లో విజయం సాధించాడు. ఈ గెలుపుతో ఆధిక్యంలోకి వెళ్లిన ప్రజ్ఞానంద.. ఆ తర్వాత రసవత్తరంగా సాగిన గేమ్ను 82 ఎత్తుల్లో డ్రా చేసుకుని ముందంజ వేశాడు. ఓవరాల్గా సెమీస్లో ప్రజ్ఞానంద 3.5-2.5 తేడాతో కరువానాపై నెగ్గాడు.

ఈ విజయంతో 2024 క్యాండిడేట్ టోర్నీలో చోటు ఖాయం చేసుకున్న ప్రజ్ఞానంద.. బాబి ఫిషర్, కార్ల్సన్ తర్వాత ఆ పోటీల్లో తలపడే మూడో పిన్న వయస్సు ఆటగాడిగా నిలిచాడు. అంతే కాకుండా 2005లో ప్రపంచకప్లో నాకౌట్ ఫార్మాట్ ప్రవేశపెట్టిన తర్వాత ఫైనల్ చేరిన తొలి భారత ఆటగాడు అతనే. అంతకుముందు లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో జరిగిన ప్రపంచకప్లో ఆనంద్ 2000, 2002లో టైటిల్ నెగ్గాడు.




# ఆయన మాటలతో నేను భయపడుతున్నా

## కంగనా రనౌత్



'ఎమర్జెన్సీ' చిత్రాన్ని ఉద్దేశిస్తూ దర్శకుడు కరణ్ జోహార్ చేసిన వ్యాఖ్యలపై నటి కంగనా రనౌత్ స్పందించారు. ఆయన మాటల వల్ల తాను భయపడుతున్నట్లు చెప్పారు. గతంలోనూ ఆయన ఇదే విధంగా చెప్పి.. తనకు వ్యతిరేకంగా క్యాంపెయిన్ రన్ చేశారని తెలిపారు. ''గతంలో నేను నటించిన 'మణికర్ణిక' విడుదల సమయంలో దాన్ని చూసేందుకు తాను ఆతృతగా ఎదురు చూస్తున్నట్లు కరణ్ జోహార్ చెప్పారు. అలా, విడుదలకు కొన్నిరోజుల ముందు నాకు వ్యతిరేకంగా క్యాంపెయిన్ జరిగింది. సినిమాలో పనిచేసిన ప్రధాన నటీనటులకు డబ్బులు ఇచ్చి నాపై బురద చల్లే ప్రయత్నం చేశారు. నా చిత్రాన్ని అణచివేయాలని చూశారు. నా కెరీర్లో విజయవంతమైన వారాంతంగా గుర్తుండాల్సిన ఆ క్షణాలు పీడకలగా మిగిలిపోయాయి. ఇప్పుడు కూడా నేను భయపడుతున్నా. ఎందుకంటే ఆయన ఇప్పుడు 'ఎమర్జెన్సీ' చూసేందుకు ఎదురుచూస్తున్నట్లు చెప్పారు'' అని కంగన ట్వీట్ చేశారు. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ రాజకీయ జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రం 'ఎమర్జెన్సీ'. బాలీవుడ్ కథానాయిక కంగనా రనౌత్ ఈ సినిమాలో ప్రధాన పాత్రలో నటిస్తూ.. స్వీయదర్శకత్వంలో రూపొందిస్తున్నారు. ఇదిలా ఉండగా తాజా గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కరణ్‌ను.. ''రాజకీయ నేపథ్యంలో సినిమాలు చేయాలనుకుంటున్నారా?'' అని అనన్యాపాండే ప్రశ్నించగా.. ''ఎమర్జెన్సీ' చేస్తున్నారుగా. ఆ సినిమా చూసేందుకు నేను ఆసక్తిగా ఎదురు చూస్తున్నా'' అని బదులిచ్చారు. దీనిపై కంగన తాజా ట్వీట్ చేశారు.

మనం సినిమా
manamcinema

# రూ.100 కోట్లు వస్తేనే హిట్ అని ఎవరు చెప్పారు: దుల్కర్ సల్మాన్



బాక్సాఫీస్ నంబర్ గేమ్‌పై నటుడు దుల్కర్ సల్మాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక సినిమా రూ.100 కోట్లు సాధిస్తేనే హిట్ లేదా సూపర్హిట్.. లేకపోతే అది పరాజయం అందుకున్నట్లేనని ఎవరు చెప్పారు?. ఒక సినిమా భారీ వసూళ్లు రాబట్టకపోయినా.. అది అందుకున్న ప్రేమను తక్కువ చేయకూడదన్నారు. ''రూ.100 కోట్లు వస్తేనే సినిమా హిట్ లేదా సూపర్హిట్.. అంతకంటే తక్కువ వసూళ్లు వస్తే అది సూపర్హిట్ కాదంటారు. అసలు ఈ విషయాన్ని ఎవరు నిర్ణయిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. అది ప్రామాణికంగా ఎలా మారిందో తెలియదు. బాక్సాఫీస్ నంబర్ గేమ్ అనేది హాస్యాస్పదంగా ఉంది. అలాగే ఒక సినిమా మ్యాజిక్ నంబర్ను తాకనందున అది పొందిన ప్రేమను తక్కువగా చూడకూడదు. కొన్నిసార్లు చిన్న బడ్జెట్తో తెరకెక్కించిన చిత్రాలు పెట్టుబడి కంటే మూడు రెట్లు ఎక్కువగా బాక్సాఫీస్ వద్ద కాసులు కురిపిస్తాయి. అలాగే, కొన్నిసార్లు చిన్న హీరోలు తమ కెరీర్లోనే మంచి కలెక్షన్స్ అందుకోవచ్చు. అది కూడా విజయమే'' అని ఆయన వివరించారు. అనంతరం ఆయన విజయ్ దేవరకొండతో కలిసి ఇంటర్వ్యూలో పాల్గొనడంపై మాట్లాడుతూ.. ''అనుకోకుండా అది జరిగింది. ఓసారి విజయ్ దేవరకొండ 'ఖుషి', నా 'కింగ్ ఆఫ్ కొత్త' ప్రమోషన్స్ ఒకే లొకేషన్లో జరిగాయి. తను నా పోస్టర్ చూశారు. నేను తన సినిమా పోస్టర్ చూశా. అలా, మేమిద్దరం కలిసి ఒక ప్రమోషన్ వీడియో చేశాం'' అని ఆయన తెలిపారు.

# బాకీ తీర్చుకునేందుకు వస్తున్న జాలిరెడ్డి..

## పుష్ప 2 నుంచి ధనుంజయ లుక్ రిలీజ్

'పుష్ప' చిత్రంలో కన్నడ స్టార్ నటుడు ధనుంజయ పోషించిన జాలిరెడ్డి పాత్ర అందరికి గుర్తుండిపోయింది. పుష్ప కారణంగా జాలిరెడ్డి మంచానికి పరిమితం కాగా, సెకండ్ పార్ట్‌లో జాలిరెడ్డి కూడా భన్వర్ సింగ్ షెకవాత్‌తో చేయి కలిపి పుష్పపై పగ తీర్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో 'పుష్ప-2'లో కూడా ధనుంజయ పాత్ర కీలకంగా ఉండబోతున్నదని సమాచారం. కాగా బుధవారం ధనుంజయ పుట్టిన రోజు సందర్భంగా 'పుష్ప 2' నుంచి జాలిరెడ్డి లుక్ పోస్టర్ను విడుదల చేస్తూ మేకర్స్ బర్త్‌డే విషెస్ను తెలియజేశారు. స్టైలిష్గా కనిపిస్తున్న జాలిరెడ్డి లుక్ ఆకట్టుకునేలా ఉంది. అలాగే ఈ చిత్రంలో జాలిరెడ్డి క్యారెక్టర్ ఎలా ఉంటుందో తెలియజేశారు మేకర్స్. ఈసారి జాలిరెడ్డి తన బాకీ తీర్చుకునేందుకు వస్తున్నాడు అంటూ ధనుంజయ ఫోటోకు క్యాప్షన్ ఇచ్చారు. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ను జరుపుకుంటున్నది. సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ సంస్థలు కలిసి నిర్మిస్తున్న ఈ ప్యాన్ ఇండియా మూవీని డైరెక్టర్ సుకుమార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. రష్మిక మందన్న హీరోయిన్గా నటిస్తున్న ఈ మూవీకి రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు.




# మట్కాపై ఇంట్రెస్టింగ్ డీటెయిల్స్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం గాండీవధారి అర్జున తో రిలీజ్ కి సిద్ధంగా ఉన్న సంగతి తెలిసిందే. దర్శకుడు ప్రవీణ్ సత్తారు తెరకెక్కించిన ఈ భారీ చిత్రం సాలిడ్ యాక్షన్ ఎలిమెంట్స్ తో తెరకెక్కగా మంచి బజ్ అయితే దీనిపై నెలకొ ంది. ఇక ఈ చిత్రం రిలీజ్ ప్రమోషన్స్ లో భాగంగా ఇచ్చిన లేటెస్ట్ ఇంటర్వ్యూలో వరుణ్ తేజ్ ఇంట్రెస్టింగ్ డీటెయిల్స్‌ని తాను నెక్స్ట్ చేస్తున్న ఫస్ట్ పాన్ ఇండియా చిత్రం మట్కాపై రివీల్ చేసాడు. ఈ చిత్రంలో అయితే తాను నాలుగు వేరియేషన్స్‌లో కనిపిస్తాను అని తెలిపాడు. ఒకో పర్టిక్యులర్ టైంలో తాను ఒకోలా కనిపిస్తాను అని తాను తెలిపాడు. అలాగే ఈ చిత్రం అంతా కూడా గ్యాంబ్లింగ్ బ్యాక్ డ్రాప్ లోనే తెరకెక్కుతుంది అని దర్శకుడు కరుణ కుమార్ మంచి సబ్జెక్ట్ ని డిజైన్ చేసారని ఎక్కువ భాగం అయితే వైజాగ్ పరిసర ప్రాంతాల్లోనే తెరకెక్కుతుంది అని తాను తెలిపాడు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.

